



పగిలిన మెట్లు

అరచేతిలో.. పాలన

95523 00009

ఈ ఒక్క వాట్సాప్ నెంబరుతో పాలన

- వాట్సాప్ గవర్నెన్స్‌లో 520 రకాల సేవలు
- ధ్రువపత్రాలు మొదలు.. ఫిర్యాదుల వరకూ
- అన్నీ అందుబాటులోకి
- తొలి విడతగా 161 రకాల సేవలు

గుంటూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ప్రజలు, ప్రభుత్వానికి మధ్య దూరాన్ని తగ్గించే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతోంది. ఆధునిక యుగపు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గతంలో ఈ- గవర్నెన్స్ పేరుతో ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేసిన ప్రభుత్వం ఇప్పుడు వాట్సాప్ గవర్నెన్స్‌కు తెరతీసింది. రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా ఆవిష్కృతమైన 'వాట్సాప్ గవర్నెన్స్' ఇప్పటి వరకూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉన్న ఆ కాస్త దూరాన్ని కూడా చెరిపేసింది. 'మన మిత్ర- ప్రజల చేతిలో ప్రభుత్వం' పేరుతో మంత్రి లోకేశ్ గురువారం ఉండవల్లిలో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రారంభించారు. దాని ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందించబోతున్నారు. దీంతో ఇప్పటి వరకూ సచివాలయాలకు వెళ్లాల్సినంత దూరంలో ఉన్న సేవలు ఇప్పుడు అరచేతిలో ఇమిడిపోయే మొబైల్ ఫోనులోకే వచ్చేశాయి. సేవలతోపాటు సమస్యలపై ఫిర్యాదులు చేసుకునే అవకాశాలు కూడా అందుబాటులోకి వచ్చాయి.



వాట్సాప్ గవర్నెన్స్‌లో పలు శాఖలకు చెందిన సేవల ఎంపికలు

● 520 రకాల సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మొత్తం 520 రకాల సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తేవాలని భావిస్తోంది. అందులో భాగంగా తొలి విడతగా 161 రకాల పౌరసేవలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. రెండో విడతలో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపింది. తొలి విడతలో దేవదాయ, ఇంధన, ఏపీఎస్‌ఆర్టీసీ, రెవెన్యూ, మున్సిపల్, సీఎంఆర్‌ఎఫ్, వైద్య ఆరోగ్య, పోలీసు, సీడీఎంఏ తదితర శాఖల్లో ఈ సేవలు మొదలయ్యాయి. ఉదాహరణకు దేవదాయ శాఖకు సంబంధించిన వివిధ ఆలయాల్లోని సేవలు, టికెట్ల బుకింగ్, ఆర్టీసీ రిజర్వేషన్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, కొత్త కనెక్షన్ కోసం దరఖాస్తు, పాత కనెక్షన్ మార్పు ఇలా అనేక రకాల సేవలు వాట్సాప్ ద్వారా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. పర్యాటక సేవల్లో భాగంగా రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. కావాల్సిన ప్రదేశాన్ని ఎంపిక చేసుకుని టికెట్లు, వసతి సహ అన్నీ పొందవచ్చు. రెవెన్యూ విభాగం ద్వారా మనకు కావాల్సిన ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్. ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు, ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చు. వాట్సప్ ద్వారా పొందవచ్చు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్)కి చేసిన దరఖాస్తుల స్టేటస్ తెలుసుకోవచ్చు. ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించవచ్చు. ఏపీఎస్‌ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, సర్వీసు, రిఫండ్, ఫీడ్‌బ్యాక్ తదితర సేవలు దీని ద్వారా పొందవచ్చు.

వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 95523 00009 నెంబరును కేటాయించింది. ఈ నెంబరును మొబైల్‌లో యాడ్ చేసుకోవాలి. ప్రజలు వారికి కావాల్సిన సేవలు పొందడానికి, ఏవైనా ఫిర్యాదులు ఉంటే తెలియజేయడానికి ఆ నెంబరులో మెసేజ్ చేయాలి. తొలిగా మెసేజ్ బాక్సులో హాయ్ అని మెసేజ్ టైప్ చేసి సెండ్ చేయాలి. వెంటనే సేవను ఎంచుకోండి అనే మెసేజ్ ఆప్షన్ వస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే.. ఒక మెనూ వస్తుంది. ఆ మెనూలో మనకు కావాల్సిన విభాగాన్ని ఎంచుకుని మనం కావాల్సిన సేవలను ఎంచుకోవాల్సి ఉంటుంది. అవి సంబంధిత శాఖ అధికారుల లాగిన్లోకి వెళతాయి. వాటి ఆధారంగా అధికారులు పరిష్కారం, సేవలు అందిస్తారు.

● తగ్గనున్న ప్రయాస..

ఏదైనా ప్రభుత్వ సేవలు కావాలంటే ఆ కార్యాలయాల చుట్టూ ఒకటికి పదిసార్లు తిరగాల్సిన దుస్థితి నెలకొని ఉంది. వాట్సాప్ గవర్నెన్స్ ఈ పద్ధతికి చెక్ పెట్టనుంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని పౌరులకు చేరవేయాలంటే ఈ వాట్సాప్ ఖాతా ద్వారా సందేశాలు పంపిస్తుంది. ఒకేసారి కోట్ల మందికి ఈ సమాచారం చేరుతుంది. వరదలు, వర్షాలు, విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతులు, వైద్యఆరోగ్య, వ్యవసాయ, అత్యవసర, పర్యాటక, మౌలిక వసతుల అభివృద్ధి సమాచారం వంటివి అందిస్తారు.

● ఫిర్యాదులు.. వినతుల ట్రాకింగ్..

ప్రజలు వినతులు, ఫిర్యాదులు ఇవ్వాలనుకుంటే.. ప్రభుత్వం ఇచ్చిన వాట్సాప్ నెంబర్‌కు మెసేజ్ చేస్తే వెంటనే ఒక లింక్ వస్తుంది. అందులో పేరు, ఫోన్ నంబర్, చిరునామా తదితరాలు పొందుపరిచి, వారి వినతిని టైప్ చేయాలి. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నెంబరు వస్తుంది. దాని ఆధారంగా తమ వినతి పరిష్కారం ఎంత వరకూ వచ్చింది? ఎవరి వద్ద ఉంది అనేది పౌరులు ఎప్పటి కప్పుడు తెలుసుకోవచ్చు. ఎలాంటి సమస్యనైనా ఇక్కడ విన్నవించొచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్హతలు, ఆయా పథకాల ద్వారా కలిగే లబ్ధి తదితర అంశాలన్నింటి గురించి ఈ వాట్సాప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు.

శివ..శివా..!

- కోటప్పకొండ తిరునాళ్లపై చిన్నచూపు
- పేరుకే రాష్ట్ర పండుగ హోదా
- నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం
- ఎనిమిదేళ్లుగా నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- విరాళాలతో నెట్టుకొస్తున్న వైనం


(కోటప్పకొండ(నరసరావుపేట), ఆంధ్రజ్యోతి)

ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో మహాశివరాత్రి పర్వదినాన జరిగే కోటయ్య తిరునాళ్లకు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి. వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలి వస్తారు. తిరునాళ్ల కోసం విస్తృత ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ఈ నెల 26న తిరునాళ్ల జరగనున్నది. ఇక గడువు 23 రోజులే ఉంది. అయితే ఏర్పాట్లకు ప్రభుత్వం ఇప్పటి వరకు నిధులు విడుదల చేయలేదు. తిరునాళ్లకు ప్రభుత్వం రాష్ట్ర పండుగ హోదా కల్పించినా ఏడేళ్లుగా రూపాయి కూడా విడుదల చేయకపోవడం గమనార్హం. భక్తుల విరాళాలతోనే తిరునాళ్ల ఏర్పాట్లను నెట్టుకు వస్తున్నారు.

కోటప్పకొండ తిరునాళ్ల సమీపిస్తున్నాయి. అయితే ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో భక్తులకు కావాల్సిన వసతులు ఏర్పాటు చేయడం అధికారులకు తలకుమించిన భారమవుతోంది. రాష్ట్ర పండుగ హోదా కల్పించిన సమయంలో, ఏటా తిరునాళ్లకు రూ.30 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటిస్తున్నదే తప్ప విడుదల చేయడం లేదు. ఇప్పటికి రూ.2.10 కోట్లు బకాయిలు పేరుకుపోయి ఉన్నాయి. ఇలా ఉంటే ఈ ఏడాది తిరునాళ్లకు కనీసం రూ.30 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ ఆలయ ఈవో డీ చంద్రశేఖరరావు ప్రభుత్వానికి లేఖ రాశారు. అలాగే నిధుల విడుదలకు సంబంధించి దేవదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబును కలసి కోరారు. అయితే ఇంతవరకు ప్రభుత్వం నుంచి నిధుల విషయం తేలలేదు. ఏటా తిరునాళ్ల ఏర్పాట్లకు నిధుల సమస్యను అధికారులు ఎదుర్కొంటున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీలకు నిధులు విడుదల చేయాల్సి ఉంది. రాష్ట్ర పండుగ హోదా కల్పించినా తిరునాళ్ల నిధులపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు. దీంతో ఆయా శాఖల అధికారులు ఏర్పాట్ల కోసం నిధులు సమకూర్చు కోవ డంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమావేశాల్లో నిధుల సమస్యలను సంబంధిత అధికారులు ప్రస్తావించినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సమయం తక్కువగా ఉండటంతో ఇప్పటి నుంచే ఏ ర్పాట్లు ప్రారంభిస్తేనే సకాలంలో పూర్తయ్యే అవకాశం ఉంటుంది. పోలీసు, దేవదాయ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, అగ్నిమాపక, ఆర్టీసీ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, అటవీ, రెవెన్యూ తదితర శాఖలు తిరునాళ్ల ఏర్పాట్లలో కీలకపాత్ర పోషించాల్సి ఉంది. తాగునీరు, పారిశుధ్యం, యాత్రికుల భద్రత పై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. కొండ దిగువన, కొండ ఎగువన కోటయ్యస్వామి సన్నిధిన విస్తృత ఏర్పాట్లు చేయాల్సి ఉంది. లక్షలాది మంది భక్తులు స్వామిని సులువుగా దర్శించుకునేందుకు పటిష్టమైన క్యూ లైన్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంది. కొండకు వేలాది వాహనాలు తరలివస్తాయి. నరసరావుపేట, చిలకలూరిపేట, పెట్లూరివారిపాలెం, అవిశాయపాలెం రహదారుల్లో వాహనాల రాకపోకలు ఉంటాయి. ఈ రహదారులకు అవసరమైన చోట్ల మరమ్మతులు చేయాల్సి ఉంది. తిరునాళ్ల సందర్భంగా ట్రాఫిక్ జామ్ అవ్వడం ఆనవాయితీగా మారింది. దీనికి శాశ్వత పరిష్కారం చూప డంలో అధికారులు విఫలమవుతున్నారు. దీంతో తిరునాళ్లకు వచ్చే వెళ్ళే యాత్రికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. ఈ దిశగా ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాల్సి ఉండగా ఇందుకోసం జరుగుతున్న ప్రయత్నాలు లేవు. ఆర్టీసీ వీఐపీల కోసం ఏసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నది. ఇందుకు సంబంధించి రూ.లక్షల్లో ఆర్టీసీకి బకాయిలు చెల్లించాల్సి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వీఐపీల కోసం ఉచిత బస్సు సౌకర్యాన్ని ఈ ఏడాది రద్దు చేశారు. బందోబస్తు విధుల్లో దాదాపు రెండు వేల మంది పోలీసులు పాల్గొంటారు. వీరందరికి రెండు రోజులు భోజన వసతి కల్పించాలి. ఇందుకు ఖర్చు భారీగానే ఉంటుంది. ఇందుకు ప్రభుత్వం నుంచి నిధులు లేవు. భక్తుల విరాళాలతోనే పోలీసులకు భోజన వసతిని కల్పించాల్సిన పరిస్థితి నెలకొంది.

కోటప్పకొండ సోపాన మార్గంపై నిర్లక్ష్యం

కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి దేవస్థానం సోపాన మార్గం నిర్వహణపై నిర్లక్ష్యం తాండవిస్తున్నది. మెట్లపై దేవస్థానానికి వెళ్ళే భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. కనీసం తాగు నీటి వసతి కూడా లేదు. సోపాన మార్గంలోని మెట్లు చాలా చోట్ల పగిలిపోయాయి. రాళ్ళు బయటపడ్డాయి. మెట్లపై వ్యర్థాలు పేరుకుపోయాయి. తిరునాళ్ల రోజున సోపాన మార్గం గుండా వేలాది మంది భక్తులు దేవస్థానానికి వెళతారు. పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించి సోపాన మార్గాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు మెట్లకు మరమ్మతులు చేసే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది.



పేరుకుపోయిన వ్యర్థాలు.. మట్టి.. రాళ్లు

పాడి రైతులకు.. పరిహారం

పశునష్టంపై నాలుగేళ్ల నిరీక్షణకు తెర

- నిధులు విడుదల చేసిన కూటమి ప్రభుత్వం
- ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 2,500 మందికి లబ్ధి
- తొలివిడతలో లబ్ధిదారుల ఖాతాల్లో రూ.6.20 కోట్లు జమ

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

పాడి రైతులను గత ప్రభుత్వం మోసం చేస్తే కూటమి ప్రభుత్వం పరిహారం అందచేసి ఆదుకుంటోంది. ప్రమాదవశాత్తు పశువులు మరణిస్తే పరిహారం ఇస్తామని ఊరించి నాలుగేళ్ల ఉసూరుమనిపించగా.. అందుకు సంబంధించిన నిధులను కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసింది. ఖాతాల్లో సొమ్ములు జమ కావడంతో పాడిరైతుల నాలుగేళ్ల నిరీక్షణకు తెరపడింది. పశువులు ప్రమాదవశాత్తు మరణిస్తే వాటి పోషకులకు సాయం చేస్తామని 2019లో పశునష్ట పరిహార పథకానికి వైసీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పశువులకు కేటాయించిన ట్యాగ్ ఆధారంగా ఉచిత బీమా అమలు చేస్తామని కూడా నమ్మించింది. అయితే ఆర్భాటంగా ఆయా పథకాలను ప్రకటించారే కాని అమలు చేయడంలో నాటి పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. తొలి ఏడాది మొక్కు బడిగా నిధులు విడుదల చేసి మమ అనిపించిన నాటి ప్రభుత్వం ఆ తర్వాత నాలుగేళ్లు పాడి రైతుల గోడును ఆలకించిన పాపాన పోలేదు. ప్రభుత్వం ఇచ్చే పరిహారంపై ఆశలు పెట్టుకున్న పాడి రైతులు సొంతంగా బీమా చేయించడం కూడా మానేశారు. దీంతో వారి పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా మారింది. పశుపోషణ మీదే ఆధారపడి బతుకీడ్చే కుటుంబాలు అవి మరణించడంతో పాటు ప్రభుత్వం ఇస్తానన్న సాయం అందకపోవడంతో జీవనోపాధి కోసం అగచాట్లు పడాల్సి వచ్చింది.



☛ ఎదురుచూపులతోనే ఏళ్లు..

పశు నష్ట పరిహారం పథకం కింద పశువులు చనిపోతే దేశీయ రకాలను బట్టి రూ.30,000, 15,000 ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. గొర్రెలు, మేకలకు రూ.6,000 చొప్పున అందిస్తామన్నది. నాలుగేళ్ల వ్యవధిలో గేదెలు, ఆవులకు సంబంధించి ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దాదాపు 3,000, గొర్రెలు, మేకలకు సంబంధించి 4,000 దరఖాస్తులు వచ్చాయి. ఆయా దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేశారు. అయితే వీటిలో ఏ ఒక్కరికి కూడా పరిహారం ఇవ్వలేదు. పైగా వారిని కార్యాలయాల చుట్టూ నాలుగేళ్లు తిప్పుకున్న ఘనత గత ప్రభుత్వానిది. 2019లో బీమా ప్రీమియానికి సంబంధించి రైతుల వాటా కూడా తామే చెల్లిస్తామని చెప్పిన అప్పటి ప్రభుత్వం సాయం చేయకపోగా 2023కు వచ్చేసరికి పశుబీమా అంటూ మరో కొత్త నాటకానికి తెరలేపింది. రైతులే ప్రీమియం వాటా చెల్లించాలని మార్గదర్శకాల్లో పేర్కొంది. ఇలా పథకాల పేర్లు మార్చే ఆర్భాటాలే తప్ప వైసీపీ హయాంలో పాడిరైతులకు అందించాల్సిన బకాయిలు కొండలా పేరుకుపోయాయి.

☛ ఎన్నికల హామీ అమలు..

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం పాడి రైతుల బకాయిలను ఇటీవలే విడుదల చేసింది. గత ప్రభుత్వం పరిహారం పేరిట పాడి రైతులను వంచిస్తే వాటికి సంబంధించిన నిధులను కూటమి పాలకులు విడుదల చేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తొలివిడతలో ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా 2,500 మంది పాడి రైతులకు లబ్ధి చేకూరింది. జిల్లాల వారీగా చూస్తే బాపట్ల జిల్లాలో 750 మందికి రూ.2.10 కోట్లు, గుంటూరు జిల్లాలో 1100 మందికి రూ.2.50 కోట్లు, పల్నాడు జిల్లాలో 650 మందికి రూ.1.60 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. గత ప్రభుత్వంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పశునష్ట పరిహారం కోసం వచ్చాయని వాటిల్లో చాలావరకు ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదని అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అర్హత కలిగిన వారందరికీ త్వరలోనే న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.

☛ పశు బీమా అమలు..

పశు బీమా పథకానికి సంబంధించి కొన్ని మార్పులు చేసి మార్గదర్శకాలను గతేడాదే కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. జీవనాధారమైన పశువులు మరణిస్తే రోజుల వ్యవ ధిలోనే పరిహారం పాడి రైతు ఖాతాలో జమయ్యేలా చర్యలు చేపట్టింది. పాడి పశువులకు చెల్లించే బీమా సొమ్ములో ప్రభుత్వం రాయితీ కల్పించింది. ఎస్సీ ఎస్టీ రైతులకైతే 80 శాతం, మిగిలిన వారికి 50 శాతం రాయితీపై బీమా ఫలాలు అందేలా నిర్ణయం తీసుకుంది. మామూలు పశువులకు రూ.15వేలు, మేలు జాతి వాటికి రూ.30 వేల బీమా సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇంతకంటే ఎక్కువ మొత్తాలకు బీమా చేసుకోవాలని రైతులు అనుకుంటే అదనంగా ఖర్చయ్యే మొత్తాన్ని సొంతంగా భరించాలని మార్గదర్శకాలలో ప్రభుత్వం తెలిపింది.

స్టాండింగ్ ఎన్నిక.. ఏకపక్షమేనా?

- నేడు కౌన్సిల్ హాల్లో ఓటింగ్.. పటిష్ట ఏర్పాట్లు
- కూటమిలో 35, వైసీపీలో 21 మంది కార్పొరేటర్లు
- ఎన్నిక సజావుగా నిర్వహించాలని కమిషనర్ ఆదేశాలు

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న బలం.. లోపాయికారి మద్దతు.. నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు కూటమికి ఏకపక్షం అవుతాయని తెలుస్తోంది. సోమవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఓటింగ్ సోమవారం జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లను ఎన్నికల అధికారి చల్లా ఓబులేసు పూర్తి చేశారు. ఏర్పాట్లను కమిషనర్ శ్రీనివాసులు ఆదివారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 57 మంది కార్పొరేటర్లకు గతంలో 48వ డివిజన్ కార్పొరేటర్ తనుబుద్ధి కృష్ణారెడ్డి మృతి చెందారు. ప్రస్తుతం ఈ స్థానం ఖాళీగా ఉంది. ఆస్ట్రేలియాలో ఉన్న జనసేన పార్టీకి చెందిన గోరంట్ల కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతిని ఓటింగ్‌కు రప్పిస్తున్నారు. మొత్తం కార్పొరేటర్లలో కూటమిలో 35 మంది, వైసీపీ తరపున 21 మంది ఓటింగ్‌లో పాల్గొననున్నారు. దీంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక టీడీపీకి ఏకపక్షమేనని తెలుస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈమారు స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఇరు పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. దీంతో సత్తా చాటాలని కూటమి, వైసీపీ నేతలు వ్యూహరచన చేస్తున్నారు. కూటమి, వైసీపీ కార్పొరేటర్లను ఆయా పార్టీల నాయకులు హైదరాబాద్‌లో క్యాంపులకు తరలించారు. క్యాంపుల నుంచి సోమవారం వారంతా నేరుగా కార్పొరేషన్ వద్దకు చేరుకుని ఓటు వేయనున్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కమిషనర్ పులి శ్రీనివాసులు

వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్?

వైసీపీలో ఉన్న 21 మంది కార్పొరేటర్లలో కొందరు కూటమి బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే కొందరు కూటమి నేతలతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలో కూటమి బలపరిచిన అభ్యర్థులందరూ గెలుపొందే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. వైసీపీ నుంచి కూటమిలో చేరిన కొందరు నాయకుల ద్వారా వైసీపీ కార్పొరేటర్లకు గాలం వేసినట్లు తెలుస్తుంది. దీంతో లోపాయికారిగా మద్దతు ఇస్తామని పలువురు వైసీపీ కార్పొరేటర్లు ఆయా నేతలకు హామీ ఇచ్చినట్లు సమాచారం.

ఎన్నికలు సజావుగా నిర్వహించాలి..

నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, అధికారులు, సిబ్బంది నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూచిక బోర్డులు, పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కంపార్ట్‌మెంట్, బ్యాలెట్ బాక్స్, ఎన్నికల సామగ్రిని ఆయన పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి న ట్లు కమిషనర్ తెలిపారు. పోలింగ్ సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతుందన్నారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా మూడంచెల భద్రతతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

నష్టాల సహకార సంఘాలు రద్దు?

- కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ
- ముఖ్యశాఖల అధికారులకు చోటు

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నేడు నోటిఫికేషన్

- వెనువెంటనే నామినేషన్ల స్వీకారం 6

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నేడు నోటిఫికేషన్

● వెనువెంటనే నామినేషన్ల స్వీకారం

గుంటూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కృష్ణా - గుంటూరు పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం ఎన్నికకు సోమవారం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇప్పటికే ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ మేరకు గుంటూరు కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి ఎస్.నాగలక్ష్మి ఉదయం 11 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. ఆ వెంటనే నామినేషన్ల స్వీకార ప్రక్రియని ప్రారంభిస్తారు. అన్ని పనిదినాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య నామినేషన్లను రిటర్నింగ్ అధికారి అయిన కలెక్టర్ నాగలక్ష్మి తన కార్యాలయంలో స్వీకరిస్తారు. ఈ నెల 10వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఉంది. 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 13వ తేదీ వరకు గడువు సమయం కల్పించారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యన పోలింగ్ జరుగుతుంది. మార్చి 3న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమౌతుంది.

పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు

ఎన్నికల సంఘం ఆదేశానుసారం శాసనమండలి నియోజకవర్గం పరిధిలో ఎలక్షన్ కోడ్‌ని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. సాధారణ ఎన్నికలకు ఎలాగైతే కోడ్ అమలు చేస్తారో ఆ స్థాయిలో పాటిస్తున్నారు. రాజకీయ నాయకుల విగ్రహాలన్నింటికి ముసుగులు తొడిగేశారు. బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, పోస్టర్లను తొలగించారు. ప్రభుత్వ అతిథిగృహాలన్నింటిని అధికార యంత్రాంగం తన ఆధీనంలోకి తీసుకుంది. రాజకీయ నాయకుల పర్యటనలు, సమావేశాల్లో అధికారులెవరూ పాల్గొనవద్దని ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిలిపేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సీనియర్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి కలెక్టర్ నాగలక్ష్మి బాధ్యతలు కేటాయించారు.

12న అరుణాచలానికి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసు

గుంటూరు, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఈ నెల 12న పౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో గిరి ప్రదక్షిణకు భక్తుల కోసం ఆర్టీసీ స్పెషల్ హైటెక్ 2+2 పుష్ బ్యాక్ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించినట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ షేక్ అబ్దుల్ సలాం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ బస్టాండ్ నుంచి 10న రాత్రి 9.45 గంటలకు బయల్దేరి 11వ తేదీన శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం గోల్డెన్‌టెంపుల్ దర్శించుకొని అదే రోజు రాత్రి అక్కడే బస చేసి 12న పౌర్ణమి రోజున అరుణాచలంనకు చేరుకుంటుందన్నారు. అదే రోజు సాయంత్రం బయల్దేరి 13వ తేదీన ఉదయం 6.30 గంటలకు గుంటూరు బస్టాండ్‌కు చేరుకుంటుందన్నారు. 96164 సర్వీసుకు ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఒక్కోచార్జి రూ.2420 మాత్రమేనని పేర్కొన్నారు. అదనపు సమాచారం కోసం 7382825420 సంప్రదించాలని కోరారు.

పొదుపు రుణాల స్వాహాపై చర్యలకు సిద్ధం

పొన్నూరుటౌన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో పొదుపు రుణాల స్వాహాపై చర్యలకు అధికారులు సిద్ధమైయ్యారు. దొప్పలపూడి గ్రామంలో గత మార్చి నెలలో యానిమేటర్ మృతి చెందడంతో, మారో యానిమేటర్‌కు గత పాలకులు అనధికారికంగా అధికారం అప్పగించారు. అయితే డ్వాక్రా మహిళల నుంచి రుణాలు సంబంధించిన నగదును తానే బ్యాంకులో జమ చేస్తానని సదరు యానిమేటర్ రూ. 6.50 లక్షలు వసూలు చేసి బ్యాంకులో నగదు జమ చేయకుండా సొంతానికి వినియోగించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా స్త్రీనిధి రుణాలను గ్రామ సమాఖ్యకు జమ చేయకుండా రూ.3 లక్షలు అవకతవకలకు పాల్పడినట్లు మహిళలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఇప్పటికే డీఆర్‌డీఏ అధికారులు ప్రాథమిక విచారణ జరిపారు. మహిళలు తాము చెల్లించిన మొత్తం యానిమేటర్ బ్యాంకులో జమ చేయలేదని అధికారుల ముందు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేశారు. అంతేకాకుండా స్త్రీనిధి రుణాలు స్వాహా చేసినట్లు ఆరోపించారు. గత కొద్ది రోజులుగా స్థానిక అధికారులు సదరు మహిళను పిలిపించి విచారించగా సరైన సమాధానం చెప్పలేదని తెలిసింది. దీంతో శనివారం డ్వాక్రా మహిళలు గ్రామంలో సమావేశం నిర్వహించి తదుపరి చర్యలు తీసుకోవడానికి అధికారులను సంప్రదించారు. అయితే నగదు స్వాహా చేసిన మహిళ బాధ్యతలకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు అధికారుల వద్ద లేనట్లు సమాచారం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు స్థానిక ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఈ నిధుల స్వాహా విషయంలో అధికారుల ప్రమేయం కూడా ఉంటుందని అనుమానిస్తున్నారు. నగదు చెల్లించిన మహిళలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు. పోలీసు విచారణ జరిగితే వాస్తవాలు బయటపడి తమకు న్యాయం జరుగుతుందని మహిళలు ఆశాభావంతో ఉన్నారు. అలాగే మండల పరిధిలోని దండమూడి గ్రామంలో బోగస్ గ్రూపులను సృష్టించి రుణాల స్వాహా చేసిన సంఘటనపై కూడా విచారణ జరుగుతుంది.



నష్టాల సహకార సంఘాలు రద్దు?

● కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ

● ముఖ్యశాఖల అధికారులకు చోటు

గుంటూరు సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో (సొసైటీలు) కొన్ని కనుమరుగు కానున్నాయి. నష్టాల ఊబిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను రద్దు చేసేందుకు రంగం సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ఈ ప్రక్రియ ఆరంభం అవుతుంది. ఈ మేరకు జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు కానుంది. కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటు అయ్యే ఈ కమిటీలో వ్యవసాయ అనుబంధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారు. ఉమ్మడి జిల్లాలోని 167 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లావాదేవీలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. అందులో భాగంగా గత కొన్ని సంవత్సరాల ఆడిట్ రిపోర్టులను కూడా పరిశీలించనున్నారు. ఆ తదుపరి వరుసగా నష్టాల బాటలో నడుస్తున్న సహకార సంఘాల రద్దుకు సిఫార్సు చేయనున్నారు. వాస్తవానికి కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ సమావేశం ఇప్పటికే జరగాల్సి ఉంది. అయితే ఎన్నికల కోడ్ రావడంతో సమావేశం తాత్కాలికంగా వాయిదా పడినట్లు తెలిసింది.

30 సంఘాలు ఎప్పుడూ నష్టాల బాటే..

గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో మొత్తం 167 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. వాటిలో 30 సంఘాలు ఎప్పుడూ నష్టాల ఊబిలో నే ఉంటున్నాయని చెబుతున్నారు. కేంద్రం కొరడా ఝుళిపించటంతో ప్రస్తుతం ఈ 30 సంఘాలు రద్దు కావచ్చు అని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అధికారుల కమిటీ పరిశీలనలో మరికొన్ని సంఘాలు కూడా బయట పడే అవకాశం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద ఈ అంశం కొంత ఇబ్బంది కరమైనదే అని సహకార శాఖ ఉద్యోగులు చెబుతున్నారు.

సాహిత్య, సాంస్కృతిక, కళా ఉద్యమాలను నిర్మిస్తాం

● అఖిల భారత సాహిత్య, సాంస్కృతిక, కళా రంగ సభలో పలువురు వక్తలు

● ముగిసిన ఏఐపీఎల్‌సీఎఫ్ సభలు



రంగ్ దే బసంతి నాటిక కళాకారులను అభినందిస్తున్న నిర్వాహకులు

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సామ్రాజ్యవాద, ప్రపంచీకరణలకు వ్యతిరేకంగా జాతీయ వాద సాహిత్య, సాంస్కృతిక, కళా ఉద్యమాలను నిర్మిస్తామని అఖిల భారత సాహిత్య సాంస్కృతిక కళా రంగ సభలో స్పష్టం చేశారు. గుంటూరులో గత మూడు రోజులుగా స్థానిక ఎన్జీవో, రెవెన్యూ కల్యాణ మండపాల్లో జరిగిన అఖిల భారత ప్రజాసాహిత్య సాంస్కృతిక సభలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాలక పార్టీలు ప్రజలను కులం, మతం, ప్రాంతం, భాషల ప్రాతిపదికన చీలుస్తూ అభివృద్ధి, నాగరికత పేరుతో అన్ని రకాలుగా విష సంస్కృతిని వ్యాప్తి చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. అనంతరం రకరకాల పన్నులు, ట్యాక్స్‌లతో శ్రమ దోపిడీపై "బ్యాలే" బొమ్మలు నాటిక, భగత్‌సింగ్‌పై సోవిక్ సాంస్కృతిక చక్ర ప్రదర్శించిన నృత్య రూపకం "కేనేన మానుష్2", తమిళనాడు కళాకారులచే "కేల్వేమని", ఫ్రీ ఫైర్, పబ్జి లాంటి గేమ్‌ల వలన జరిగే నష్టాలను తెలుపుతూ 'కొంప కొల్లేరు' అనే స్కిట్, ప్రజా కళాకారుల సమాఖ్య ప్రదర్శించిన ప్రజలను మోసం చేసే "చదువుల స్వామి" స్కిట్‌లు ఆలోచింపచేశాయి.

● సభలో తీర్మానాలు

దళితులు, మైనార్టీల మీద దాడులను ఆపాలని, పాలకవర్గాల గిరిజన వ్యతిరేక చర్యలను ఖండిస్తూ, ప్రజా సంస్కృతి, ప్రజా అనుకూల ప్రత్యామ్నాయ జీవన విధానాన్ని ప్రోత్సహిస్తూ, సాహిత్యం, కళలు, సామాజిక, సమానత్వం కోసం సాగే అన్ని ఉద్యమాలకు బాసటగా నిలవాలని, దేశంలోని అన్ని భాషల రక్షణ, అభివృద్ధిని డిమాండ్ చేస్తూ సభలు తీర్మానం చేశాయి. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రవిబాబు, ఉపాధ్యక్షుడు దివి కుమార్, కోశాధికారి డాక్టర్ భట్టు రమణ ప్రసాద్, జన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.అరుణ, శ్రీదేవి పాల్గొన్నారు.

● నూతన కమిటీ ఎన్నిక

సభలో ఏఐపీఎల్‌సీఎఫ్ జాతీయ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా కె.రవిబాబు(ఆంధ్రప్రదేశ్), అధ్యక్షుడుగా గౌతమ్ ముఖర్జీ (పశ్చిమబెంగాల్), ఉపాధ్యక్షుడుగా దివికుమార్ (ఏపీ), కోశాధికారిగా రమణ ప్రసాద్ (తెలంగాణ), సభ్యులుగా భట్టు లక్ష్మీనారాయణ, భూపాల్ (తెలంగాణ), సియా సరణ్ శర్మ, సుజయ్ రాయ్, ప్రజాపతి (జార్ఖండ్), బసుదేవ్ దాస్, భవాని (ఒరిస్సా), పత్రలేఖ, అజ్హాన్లల్ అన్సారి (బీహార్), షిండే (మహారాష్ట్ర), సుగధన్ పాల్ (కేరళ), అరుణ (ఏపీ)ను ఎన్నుకున్నారు.

ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

● ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదరరావు



సమావేశంలో మాట్లాడుతున్న దామోదరరావు

పిడుగురాళ్ల, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వంపదోన్నతులు కల్పించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు కోరారు. ఆదివారం పట్టణంలోని ఎన్టీయూ కార్యాలయంలో జరిగిన జిల్లా ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా విలీనం అనంతరం దశాబ్దాలుగా ఉన్న వైద్య సౌకర్యాలను తొలగించడంతో సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే పాత పద్ధతిలో వైద్య సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 2019లో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కోసం ఇచ్చిన సర్క్యులర్‌ను అమలు చేయాలన్నారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న 10 వేల ఉద్యోగాలను ప్రభుత్వం త్వరితగతిన భర్తీ చేయాలని కోరారు. అనంతరం పిడుగురాళ్ల డిపోకు చెందిన ఎన్ఎంయూఏ సభ్యులు ముగ్గురు దామోదరరావు సమక్షంలో ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరారు. సమావేశంలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మందపాటి శంకరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటేశ్వరరావు, కె.హరిబాబు, ఎస్‌కే దస్తగిరి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌కే ఆసీఫ్, ఏపీజేఏసీ అమరావతి ఉమెన్ కమిటి నరసరావుపేట డివిజన్ చైర్‌పర్సన్ ఎస్‌కే దిల్షాద్‌బేగం, గణపవరం శ్రీనివాసరావు, పిడుగురాళ్ల డిపో కార్యదర్శి బంగారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులతోనే బీసీల అభ్యున్నతి

● మంత్రి సవిత



బీసీ సంక్షేమ సంఘం క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి సవిత

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఉన్నత చదువులతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను మంగళగిరిలోని ఆర్‌ఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖను అప్పగించి సీఎం చంద్రబాబు తనపై గురుతర బాధ్యత ఉంచారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని బీసీలు సద్వినియోగం చేసుకుని, పిల్లలను బాగా చదివించాలని కోరారు. విద్య ద్వారా ఉన్నతులుగా ఎదిగితేనే పాలించే స్థాయికి చేరుకోగలమన్నారు. వెనుకబడిన తరగతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించలేకపోతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, నేతలు కుమ్మర క్రాంతికుమార్, పారేపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఇబ్బంది పడకుండా సీఎం రూట్ మ్యాపు

● తాడేపల్లిలో పరిశీలించిన ఎస్పీ

● అధికారులకు పలు సూచనలు



సీతానగరం స్క్రూ బ్రిడ్జి సమీపంలో అధికారులకు సూచనలిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): వీఐపీల రాకపోకల సమయాల్లో సామాన్య ప్రజలను ఆంక్షల పేరుతో ఇబ్బందులకు గురి చేయొద్దన్న సీఎం చంద్రబాబు ఆదేశాల అమలు కోసం జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం తాడేపల్లిలో పర్యటించారు. ఉండవల్లిలో అమరావతి కరకట్ట వద్ద ఉన్న సీఎం చంద్రబాబు నివాసం నుంచి మంగళగిరిలో ఉన్న టీడీపీ సెంట్రల్ కార్యాలయం వరకు ఉన్న రూటులో సెక్యూరిటీ పాయింట్లు, చెక్ పోస్టులు, సీసీ కెమెరాలను పరిశీలించారు. నిత్యం రద్దీగా ఉండే సీతానగరం స్క్రూ బ్రిడ్జి ఏరియా, ఉండవల్లి కూడలి ప్రాంతాల్లో ఇప్పటికే ఉన్న బారికేడ్లకు అదనంగా మరికొన్ని ఏర్పాటు చేసి రేడియం స్టిక్కర్లు అంటించాలని సూచించారు. టర్నింగ్‌ల వద్ద అదనపు సిబ్బందిని నియమించాలని, సీఎం ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ ఆంక్షలను తక్కువ వ్యవధిలోనే అమలు చేయాలని ఎస్పీ ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ రవికుమార్, డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ కల్యాణ్ రాజు, ట్రాఫిక్ ఎస్ఐ నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

విజయకీలాద్రిపై బ్రహ్మోత్సవాలు ప్రారంభం



విజయకీలాద్రిపై అభిషేకం చేస్తున్న అర్చకులు

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): వేద విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు త్రిదండి చిన శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళశాసనాలతో సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో 8వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. వేంకటేశ్వరస్వామివారికి అభిషేకం, అనంతరం నక్షత్ర హారతి, తీర్థ ప్రసాద గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం రక్షాబంధనం, మృత్యుంగ్రహన అంకురార్పణ, ఋత్విక్ వరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమ ప్రతినిధి పురాణం వెంకటాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్చకులు, శ్రీనివాసాచార్యులు, అనంతస్వామి, వేదవిద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): టిప్పర్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళగిరి బైపాస్‌లో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మంగళగిరి మండలం చినకాకాని గ్రామానికి చెందిన కేసనం కోటేశ్వరరావు (45) స్వర్ణకార వృత్తి చేస్తుంటాడు. తన స్నేహితుడు జొన్నాదుల శ్రీనివాసరావుతో కలిసి ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై మంగళగిరి భార్గవపేటలోని బంధువుల ఇంటికి వస్తుండగా పాతమంగళగిరి బైపాస్ వద్ద వెనుక నుంచి వచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైకు పైనుంచి ఇద్దరూ కింద పడిపోగా కోటేశ్వరరావు శరీరం పైనుంచి టిప్పర్ దూసుకెళ్లింది. దీంతో కోటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. టిప్పర్ డ్రైవర్ పారిపోయే ప్రయత్నం చేస్తుండగా స్థానికులు పట్టుకున్నారు. డ్రైవర్ ఫూటుగా మద్యం తాగి ఉన్నట్టు స్థానికులు తెలిపారు. మంగళగిరి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం కృషి.. మోదీ సహకారంతో నిధులు


● ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులపై ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు కృషి, మోదీ సహకారంతోనే ఈ కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు. ప్రాజెక్టుల వారీగా నిధులు ఇవ్వడంపై సంతోషంగా ఉందన్నారు. పోలవరానికి గతేడాది ఇచ్చిన రూ.5,512 కోట్లు కంటే రూ.426 కోట్లు అదనంగా ఈ బడ్జెట్‌లో రూ.5,936 కోట్లు ఇవ్వడం హర్షణీయం అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గతంలో కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్యాకేజిని అమల్లోకి తీసుకురావడం రాష్ట్రం, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాల చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఇటీవల ప్రకటించిన రూ. 11,917 కోట్ల ప్యాకేజిని నిజం చేస్తూ పాత బడ్జెట్ కేటాయింపులను రూ.620 కోట్ల నుంచి రూ. 8,622 కోట్లకు పెంచడం, కొత్త బడ్జెట్‌లో రూ.3,295 కోట్లు కేటాయించడం సీఎం కృషితోనే సాధ్యమైందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం ప్రకటించిన రూ.1.50 లక్షల కోట్లు ప్యాకేజిలో ఏపీకి మంచి నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు.

రైతులకు వెన్నుదన్నుగా బడ్జెట్


● రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్



తెనాలి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): సామాన్యులు, రైతులకు వెన్నుదన్నుగా నిలిచేలా కేంద్రం రూపొందించిన బడ్జెట్ ఉండటం శుభపరిణామమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రధానంగా వ్యవసాయ రంగంపై దృష్టి పెట్టడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. వంట నూనెల దగ్గర నుంచి పేదలకు పౌరసరఫరాల శాఖ ద్వారా అందించే కందిపప్పు, మిల్లెట్స్ వంటి వాటిని విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ బడ్జెట్‌తో కందులు, రాగులు, సజ్జలు వంటి తృణధాన్యాలను మన రాష్ట్రంలోనే పండించుకునేలా కేంద్రం ప్రోత్సాహకాలను అందించడం వ్యవసాయాన్ని ప్రోత్సహించడమేనన్నారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం ప్రకటించిన ప్రోత్సాహకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల కృషితో రాష్ట్రానికి ఎక్కువగా తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. దిగుమతులు తగ్గించి సాగు పెంచేందుకు రానున్న రోజుల్లో ప్రణాళిక కూడా సిద్ధం చేసుకున్నామన్నారు. ఈ బడ్జెట్ వల్ల భవిష్యత్‌లో యువత కూడా వ్యవసాయ రంగం వైపు మొగ్గు చూపాడానికి మార్గం ఏర్పడిందన్నారు.

రాష్ట్రానికి ఊపిరి పోసిన కేంద్ర బడ్జెట్

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): జగన్ అవినీతి, ఆర్థిక విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ కొత్త ఊపిరి పోసిందని స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆదివారం ఇక్కడ విలేకరులతో అన్నారు. పోలవరం, విశాఖ ఉక్కు, విశాఖ పోర్టులతో పాటు జాతీయ రహదారులు, విద్య, వైద్యం, వ్యవసాయ, పట్టణాభివృద్ధి రంగాల వృద్ధికి కేంద్రం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన చెప్పారు. బడ్జెట్‌లో కేంద్రం రాష్ట్రానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల కృషి ఎంతో ఉందని ఆయన వివరించారు. జగన్ పాలనలో దారుణంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని తిరిగి పునర్నిర్మించడం కోసం కూటమి ప్రభుత్వం శక్తివంచన లేకుండా పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. దావోస్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి నేరుగా ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ను కలిసి రాష్ట్ర అవసరాలు, ప్రాధాన్యతలు వివరించారని, ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై సానుకూలత వ్యక్తం చేసిన ఆమె ప్రాధాన్యతా విభాగాలు, రంగాలకు తగిన కేటాయింపులు చేయడం శుభపరిణామమని ప్రత్తిపాటి అన్నారు.

జిల్లా స్థాయి ఫుట్‌బాల్ జట్టు ఎంపిక



జిల్లా స్థాయి సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సుగాలీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పల్నాడు జిల్లా స్థాయి సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక జరిగింది. ఎంపికైన వారిలో ఎస్‌కే ఇర్ఫాన్, కె.ఇసాక్, అప్పి విజయ సాయి, పి. ధర్మతేజ, సుధాకర్, ఎస్‌కే షరీఫ్, ఎం.ముఖేష్, జె.శివశంకర్ (నరసరావుపేట), వై.రామకోటిరెడ్డి, ఎస్. వీరాంజనేయులు, జి.యశ్వంత్, పి.రాజు, ఎండీ రఫీ, కె.ఆకాష్, వి.మోహన్, పి.రవి కుమార్, పి.శివమణి, పి.హుస్సేన్ (సత్తెనపల్లి), జి.ప్రదీప్, కె.శ్యామ్, సీహెచ్ రాజు, చింతలపూడి రాజు, కె.శ్రీనివాసరావు, కె.నరేష్(మాదల). ఈ ఎంపికలో జిల్లా ఫుట్‌బాల్ జట్టు అధ్యక్షుడు కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు, విశ్రాంత హెచ్‌ఎం వెంకటాద్రి, పీడీలు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, అచ్చిరెడ్డి, నరసింహారావు, రఫీ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులకు ఈ నెల 3వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 9వ తేదీ వరకు కోచింగ్ క్యాంపు సుగాలీ కాలనీ హైస్కూల్‌లో జరుగుతుందని పీడీ రియాజ్ తెలిపారు. ఎంపికకు పట్టణానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ముఖ్యఅతిథులుగా హాజరు కాగా పీడీలు, పీఈటీలు వారిని సత్కరించారు.

కన్నకూతురుపై తల్లి కర్కశత్వం

● అట్లకాడతో కాల్చి చిత్రహింసలు



రమ్య ముఖంపై వాతలు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధానికి అడ్డంగా ఉందని కన్నకుమార్తెను తల్లి అట్లకాడతో కాల్చి చిత్రహింసలకు గురిచేసిన సంఘటన పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరుకు చెందిన మాధవి, భర్త చని పోవటంతో సత్తెనపల్లిలో ఉన్న తన స్నేహితురాలు శివపార్వతి వద్దకు వచ్చి ఆర్నెల్లుగా గృహాల్లో పాచి పని చేసుకుంటూ తన కుమార్తెతో కలిసి నివాసం ఉంటుంది. రమ్యకు ఐదు రోజులుగా అన్నం పెట్టకుండా అట్లకాడతో శరీరంపై వాతలు పెట్టింది. రైల్వే స్టేషన్ ప్రాంతంలో రోడ్డు వెంట ఉన్న భోజన వ్యర్థాలను తీసుకొని తింటుండగా స్థానిక యువకుడు ఒకరు గుర్తించి రమ్యను చూసి చలించిపోయి 1098కి ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదుతో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలా, పోలీసులు మాధవి నివశిస్తున్న గృహం వద్దకు వెళ్లారు. పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు. బాలికను మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మాధవి గృహానికి ఒక యువకుడు వచ్చి వెళ్తుంటాడనీ, తన వివాహేతర సంబంధానికి కుమార్తె రమ్య అడ్డుగా ఉందని భావించి వాతలు పెట్టి చిత్రహింసలకు గురి చేసిందని స్థానికులు చెబుతున్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ బ్రహ్మయ్య తెలిపారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం ఆదివారం నాటికి 551.00 అడుగులు ఉంది. ఇది 211.98 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,500 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 7436 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2200, ఎల్‌ఎల్‌సీ ద్వారా 280 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 20,416 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	123,132,142
చికెన్ విత్ స్కిన్	230.00
చికెన్ స్కిన్ లెస్	240.00

నాటు కోళ్లు, చేపలు అనధికారికంగా విక్రయిస్తే చర్యలు

గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యం దృష్ట్యా నగర పరిధిలోని రోడ్లపై నాటు కోళ్ళు, చేపలను అనధికారికంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు బృందాలుగా ఏర్పడి స్థానిక చుట్టుగుంట, నల్లపాడు రోడ్డు, మిర్చియార్డు, ఆర్టీఓ ఆఫీసు, గుజ్జనగుండ్ల, అమ రావతి రోడ్డు, పట్టాభిపురం ప్రాంతాలలో ఆదివారం రోడ్లపై అనధికారికంగా చేపలు, నాటుకోళ్ళు మేకలను వధించి విక్రయిస్తున్న వారిని గుర్తించి వారిపై దాడులు నిర్వ హించారు. వాటిని తొలగించి, అపరాధ రుసుంగా రూ. 12,500 విధించినట్లు తెలి పారు. చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చ రిం చారు. నగరంలో మాంసం విక్రయించే యజమానులు డీఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ పొంది వ్యాపారం నిర్వహించుకోవాలని, లైసెన్స్ లేని షాపులను సీజ్ చేస్తామని తెలిపారు. మాంసం విక్రయించే షాపుల చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని, మాంసంపై దుమ్మూధూళి పడకుండా మెష్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. శుభ్రత పాటించని షాపులపై ఎప్పటి కప్పుడు దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో ఎంహెచ్‌ఓ డాక్టర్ రవిబాబు, వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఎస్ ఆనంద కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సీహెచ్ శ్రీనివాస్, నాగేశ్వరరావు, రాము, దాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జములయ్య, పాల్గొన్న రైతు సంఘాల నాయకులు

సమగ్ర కౌలు చట్టాన్ని తీసుకురావాలి

● కౌలు రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జములయ్య

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కౌలు రైతుల రక్షణ, వారి సంక్షేమానికి నూతన సమగ్ర కౌలుచట్టాన్ని తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ జములయ్య డిమాండ్ చేశారు. స్థానిక కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్‌లో ఆ సంఘం అధ్యక్షుడు ఏ కాటమయ్య అధ్యక్షతన ఆదివారం కౌలు రైతుల సంఘ రాష్ట్ర సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జములయ్య మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండా కౌలురైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. దేవా లయ భూములను సాగుచేస్తున్న కౌలు రైతులకు వ్యవసాయ, ఉద్యానవన పథ కాలు వర్తింపు చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2024 సంవత్సరంలో చనిపోయిన ప్రతి కౌలురైతు కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని, కౌలు రైతులకు పంట రుణాలు ఇచ్చి ఆదుకోవాలని తదితర డిమాండ్లు చేశారు. డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ నెల 12న మండల కార్యాలయాల వద్ద, మార్చి 3న కలెక్టరేట్‌ల ఎదుట ధర్నాలు, మార్చి 20న లీడ్ బ్యాంకు మేనేజర్ కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో సంఘ సభ్యులు కొల్లి రంగారెడ్డి, కంజుల విఠల్‌రెడ్డి, పీవీ జగన్నాథం, పీ లక్షాధికారి తదితరులు పాల్గొన్నారు.

'మధ్యతరగతి వర్గాలకు ఊరటనిచ్చే బడ్జెట్'

గుంటూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్ బడుగు, బలహీన వర్గాలు, మధ్యతరగతి ప్రజలకు ఊరట నిచ్చేలా ఉందని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ పాండురంగవిఠల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు పక్షపాతి అయిన ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు అనేక రాయి తీలతో పాటు కిసాన్ క్రెడిట్ కార్డు సహితం రుణ పరిమితిని పెంచి రైతులకు మేలు చేసేలా బడ్జెట్‌ని ప్రవేశపెట్టడం, మేకిన్ ఇండియా అభివృద్ధి కోసం ఎంఎస్‌ఎంఈలను ప్రోత్సహించడం మంచి పరిణామంగా అభివర్ణించారు.

అన్ని గ్రామాల్లో 5న నిరసనలు: రైతు సంఘం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పూర్తి స్థాయిలో కేటాయింపులు జరగలేదని దీనిని నిరసిస్తూ ఈ నెల 5 న నిరసనలు జరుపుతున్నట్టు రైతు సంఘ జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు. స్థానిక బ్రాడీపేట, సీపీఎం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగానికి కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా ఉన్న బడ్జెట్‌ను నిరసిస్తున్నట్లు తెలిపారు. నిరసన రోజున జిల్లాలోని అన్ని గ్రామాల్లో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో ఇమ్మడి రామారావు, ఇమ్మడి నాగేశ్వరరావు, బీ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుసుమకుమారి

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి: యూటీఎఫ్

గుంటూరు(విద్య),ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్యా రంగానికి ప్రమా దం పొంచి ఉందని, దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం కావడంతోపాటు పాఠశాలలను రక్షించుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏఎస్ కుసుమకుమారి అన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుసుమ కుమారి మాట్లాడుతూ సంస్కరణల ముసుగులో తరగతుల తరలింపు తగదని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో 5 తరగతులు ఉండాలని, ఏ విద్యా కమిషన్ కానీ, విద్యావేత్త కానీ 3,4,5 తరగతులు విడదీయాలని చెప్పలేదని అన్నారు. శాసన మండలిలోనూ, సమాజంలోనూ విద్యారంగం బలోపేతానికి పాటుపడే పీడీఎఫ్ అభ్యర్థి కే.ఎస్.లక్ష్మణరావును ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని ఆమె పిలుపు నిచ్చారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు. రాజశేఖర్‌రావు,ఎం.కళాధర్ మాట్లాడుతూ ప్రభుత్వం కనీసం పీఆర్‌సీ కమిటీని కూడా వేయకపోవడం, ఐఆర్, డీఏ ప్రకటించక పోవడం ఉద్యోగులపై నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్య క్షుడు పీ శ్రీనివాసరావు జిల్లా సహా అధ్యక్షుడు జీ వెంకటేశ్వర్లు, వై నాగమణి, కోశా దికారి దౌలా, జిల్లా కార్యదర్శులు ఆదినారాయణ సాంబశివరావు గోవిందయ్య, రంగారావు,ప్రసాదు, కేదార్‌నాథ్, ఏ శ్రీనివాసరావు, కోటిరెడ్డి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



జొన్నలగడ్డలో స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండలంలోని జొన్నల గడ్డలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెడికల్ శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం.శివారెడ్డి, డాక్టర్ అఖిల సాయి వైద్య పరీ క్షలు నిర్వహించి, ఉచి తంగా మందులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ వంగా నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ ఈమని శంకరశాస్త్రి స్మారక పురస్కారాల ప్రదానం

గుంటూరు(తూర్పు), ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ పద్మావతి కళ్యాణవేదికపై రామరాజు ఫౌండేషన్ అధ్యక్షుడు రామ రాజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారంనాడు నిర్వహించిన పద్మశ్రీ డాక్టర్ ఈమని శంకరశాస్త్రి స్మారక పురస్కార ప్రదాన కార్యక్రమం వేడుకగా జరిగింది. తొలుత ఆదివారంఉదయం ఆర్. లక్ష్మీశ్రీనివాస్, సాయంత్రం ప్రధాన కచేరీలో ప్రముఖ వీణా విద్వాంసుడు ఫణినారాయణ కచేరి జరిగింది. ఫణినారాయణను, విద్వాం సులను, వాయిద్య కళాకారులను సత్కరించారు. సంస్థ అధ్యక్షుడు రామరాజు శ్రీనివాస్ దంపతులు, ముఖ్య



పురస్కార గ్రహీతలతో నిర్వాహకులు

అతిథి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి యూ దుర్గాప్రసాద రావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, బొప్పన నరసింహారావు, సీహెచ్ మస్తానయ్య పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజుకాలనీలోని ఇళ్ళ ముందు డ్రమ్ములు, ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీరు పట్టుకుంటున్న కాలనీవాసులు, నిరుపయోగంగా ఉన్న బోరు

వేసవికి ముందే తాగునీటి కష్టాలు

గుంటూరు శివారు కాలనీలో వేసవికి ముందే తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. చిలకలూరిపేట రోడ్డులోని అల్లూరి సీతారామరాజు కాలనీయే ఇందుకు ఉదాహరణ. ఆ కాలనీవాసులు తాగునీటి కోసం తమ కళ్ళు కాయలు కాసేలా నిత్యం ఎదురుచూడాల్సిన పరిస్థితి. ఇక్కడ ఉన్న బోరు పనిచేయడం లేదని కాలనీవాసులు చెబుతున్నారు. తాగునీటి కోసం కాలనీవాసులు తమ ఇళ్ళ ముందు ప్లాస్టిక్ డ్రమ్ములు ఏర్పాటు చేసుకున్నారు. ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా డ్రమ్ముకు రూ. 300 చెల్లించి తాగునీరు తెప్పించుకుంటున్నామని కాలనీ వాసులు చెబు తున్నారు. తమ కాలనీలో తాగునీటి సమస్యను నగరపాలక సంస్థ అధి కారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.

(గుంటూరు-ఆంధ్రజ్యోతి)

రౌడీషీటర్ల కార్యకలాపాల కట్టడికే కార్డెన్ సెర్చ్

● ఎస్పీ సతీష్‌కుమార్

● 43 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు సీజ్

గుంటూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఎస్పీ సతీష్ కుమార్, సీసీఎస్ అదనపు ఎస్పీ సుప్రజ ఆధ్వర్యంలో స్థానిక శారదాకాలనీ 20వ లైను నుంచి 31 వ లైనుకు వరకు ఆదివారం రాత్రి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటల నుంచి స్థానిక అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శారదాకాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వ హించి, పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, అనుమానాస్పద వ్యక్తుల గృహాల్లో తనిఖీలు చేశారు. వీడియోగ్రఫీ, బాడీ వోర్న్ కెమెరాలతో రికార్డు చేస్తూ రౌడీషీటర్ల ఇళ్లను, గంజాయి కేసుల్లో ముద్దాయిల ఇళ్లను తనిఖీ చేశారు. సుమారు 20 మంది అనుమానాస్పద వ్యక్తుల వేలి ముద్రలు సేకరించారు. సరైన పత్రాలు, అసలు పత్రాలే లేని 43 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలను స్వాధీనం చేసుకుని వాటిని తదుపరి చర్యల నిమిత్తం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు సమర్పిస్తే వాటిని తిరిగి అప్పగిస్తామని చెప్పారు. భవి ష్యత్తులో తెనాలి, మంగళగిరి, తాడేపల్లి తదితర ప్రాంతాల్లో కూడా కార్డెన్ సెర్చ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. గంజాయి నిర్మూలన, రౌడీ షీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తు న్నామని, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు



అరండల్‌పేట సీఐ వీరాస్వామికి సూచనలు ఇస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, అదనపు ఎస్పీ సుప్రజ, ట్రైనీ ఐపీఎస్ దీక్షా తదితరులు

చేస్తున్నామని తెలిపారు. అసాంఘిక శక్తుల ఆగడాలకు, అనుమాని తుల, రౌడీషీటర్ల కార్యకలాపాలకు అడ్డుకట్టవేసేందుకు పోలీస్ తరఫున గట్టి ప్రణాళిక రూపొందించామని, దీనిలో భాగంగా కార్డెన్ సర్చ్ నిర్వ హించినట్లు చెప్పారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్డెన్ సెర్చ్‌లో క్రైమ్స్ అదనపు ఎస్పీ సుప్రజా, ప్రొబేషనరీ ఐపీఎస్ దీక్ష, వెస్ట్ డీఎస్పీ అరవింద్, సౌత్ డీఎస్పీ భానోదయ, సీసీఎస్ డీఎస్పీ శివాజీ రాజు, అరండల్‌పేట, పట్టాభిపురం సీఐలు వీరాస్వామి, పలువురు సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సైన్స్ ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే నసీర్, వివరించి చెబుతున్న విద్యార్థిని

సైన్స్ ఎగ్జిబిషన్లతో విద్యార్థుల్లో సృజనాత్మకత

● కన్న స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో సృజనాత్మకత, పరి శీలనాసక్తి, విషయ పరిజ్ఞానం పెంపొందించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదం చేస్తాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరులోని కన్న విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా రంగంలో అపార అను భవం ఉన్న కన్నా మాస్టారు గుంటూరులో వేల మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. సుమారు 600 రకాల ఎగ్జిబిట్లతో ఆలోచింపజేసేలా ప్రాజెక్టులు రూపొందించిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. పోలీస్ వ్యవస్థ, శాసన వ్యవస్థలపైనా ఎగ్జిబిట్ల రూపంలో ఏర్పాటు చేయడం ద్వారా సమాజంపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని తెలిపారు. విద్యా వ్యవస్థలో నూతన ప్రమా ణాలు పాటించాలని, విద్యార్థులకు ఆచరణాత్మ కమైన, వివరణాత్మక మైన విద్యనందించాలని సూచించారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సరికొత్త అధ్యాయం లిఖించామని చెప్పారు. మారుతున్న టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్‌గ్రేడ్ చేసుకుంటూ విద్యా ర్థులు ఎదగాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో కన్నా విద్యా సంస్థల అధినేత కన్నా మాస్టర్, డివిజన్ అధ్యక్షుడు జ్యోతుల జస్వంత్, కోటా పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, గాలి సతీష్ పాల్గొన్నారు.



జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణతో మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

జీజీహెచ్ ప్రతిష్ఠ దిగజార్చొద్దు

● టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి

గుంటూరు, మెడికల్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): జీజీహెచ్ రోగులకు ఇచ్చే డైట్ విషయంలో అధి కారులు నిర్లక్ష్యం తగదని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వా హక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. జీజీహెచ్‌లోని రోగులకు శనివారం ఉదయం 8 గంటలకు ఇవ్వాల్సిన అల్పాహారం 10 గంటలకు ఇస్తున్నారని 'ఆంధ్రజ్యోతి' లో ఆదివారం ప్రచురితమైన కథనం కేంద్ర సహాయం మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి వెళ్లింది. వెంటనే జీజీహెచ్‌కు వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ యశస్వి రమణని కనపర్తి ఆదివారం కలిశారు. డైట్ సెక్షన్‌కి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. సూపర్ వైజర్ల నిర్లక్ష్యంతో జరిగిన ఈ సంఘటనతో ఆస్పత్రికి చెడ్డ పేరు వస్తుందని, మద్యం సేవించి విధులకు హాజరవడమే కాకుండా ఉద్దేశపూర్వకంగా రోగులకు అల్పాహారం అందజేయని అతనిపై కేసు ఎందుకు పెట్టలేదని డైటీషన్‌ను కనపర్తి ప్రశ్నించారు. వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి ఒత్తిడితో అప్పటి జాయింట్ కలెక్టర్ అర్హతలు లేని వ్యక్తికి కాంట్రాక్టును కట్టబెట్టి దోచుకున్నారని అన్నారు. ఇప్పటికే కాంట్రా క్టర్‌పై పలు ఆరోపణలు వచ్చాయని, అతన్ని వెంటనే తొలగించి సమ ర్థుడైన వ్యక్తికి ఆ కాంట్రాక్టు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని సూపరింటెండెంట్‌ని కోరారు. ఆయా విషయాలను పెమ్మసాని దృష్టికి తీసుకొస్తానని ఈ సందర్భంగా కనపర్తి చెప్పారు.

వైభవంగా గ్రామోత్సవం

గుంటూరు(తూర్పు), ఫిబ్ర వరి 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక గోరంట్ల లోని అన్న పూర్ణ నగర్‌లో ఉన్న లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి 21వ వార్షిక బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం వేద పండితులు ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, అర్చన, విష్వక్సేన పూజ, పుణ్యా హం, నిత్యహోమం నిర్వహించారు. అనంతరం కల్యాణ మహోత్సవం ఘనంగా జరిపారు. సాయంత్రం వైభవంగా స్వామి వారికి గ్రామోత్స వం నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం పూర్ణాహుతి, అన్నదానం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎర్రంశెట్టి వేణు గోపాల్ తెలిపారు. ఆయా కార్యక్రమాలను కమిటీ సభ్యులు నాగేశ్వర రావు, తాళ్ల శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి సురేష్, సాయి కోటేశ్వరరావు పర్య వేక్షించారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కేవీ బ్రహ్మం తదితరులు

క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు

గుంటూరు(విద్య), ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో సాహితీ అకాడమీ స్పోర్ట్స్ మీట్ ఆధ్వర్యంలో గత నెల 28, 29 తేదీల్లో నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం టీజేపీఎస్ కళా శాలలో కార్యదర్శి కేవీ బ్రహ్మం బహు మతులు అందజేశారు. స్పోర్ట్స్ మీట్‌లో ఓవ రాల్ ఛాంపియన్‌షిప్ చాణక్య హైస్కూల్ (వడ్లమూడి) వారు, రన్నర్స్ గా సింధు హైస్కూల్ (నరసరావుపేట), గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా గుడ్ షఫర్డ్ స్కూల్ (వినుకొండ), రన్నర్స్‌గా చాణక్య హైస్కూల్ (వడ్లమూడి), అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా డాక్టర్ కేఎల్‌పీ పబ్లిక్ స్కూల్ (గుంటూరు), రన్నర్స్ గా సింధు హైస్కూల్- నరసరావుపేట స్కూల్ విద్యార్థులు నిలిచారు. కార్యక్రమంలో సాహితీ అకాడమీ కార్యదర్శి ఆర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో గ్రీవెన్స్ తాత్కాలికంగా రద్దు

గుంటూరు, ఫిబ్రవరి 2, (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో నేడు పోలీస్ కార్యాలయంలో జరగాల్సిన గ్రీవెన్స్‌ను తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఎస్పీ గ్రీవెన్స్ ఉండదన్నారు. పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదులు ఇవ్వాలనుకునే వారు ఈ విష యాన్ని గమనించాలన్నారు. ఈ నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుంచి కార్యా లయం వరకు వచ్చి ఇబ్బంది పడొద్దని సూచించారు. పోలీస్ పరమైన ఇబ్బందులు ఉన్న వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలన్నారు.



మిర్చి యార్డులో రైతుల భోజనశాలని పరిశీలిస్తున్న చంద్రిక

మిర్చి యార్డు ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

● సెక్రటరి చంద్రిక ఆదేశాలు

గుంటూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్ర జ్యోతి): మిర్చియార్డు ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉంచేలా ప్రతీ ఆదివారం క్లీనింగ్ కార్యకలాపాలు చేప ట్టాలని సెక్రటరి చంద్రిక ఆదే శించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులతో కలిసి ఆదివారం ఆమె యార్డు ప్రాంగణంలో పర్యటించారు. రైతుల విశ్రాంతి గది, భోజనశాల, ఆర్‌వో వాటర్ ప్లాంట్, అగ్ని మాపక కేంద్రం, ఈనామ్ బిడ్డింగ్ సెంటర్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యార్డులో దుమ్మూధూళి ఎగిసిపడకుండా ఉండేందుకు ప్రతి ఆది వారం అగ్నిమాపక శకటాల ద్వారా నీళ్లు చల్లించాలని, పిచ్చిమొక్కలను తొల గిం చాలని సూచించారు. రైతులకు సరఫరా చేసే తాగునీరు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆర్‌వో ప్లాంట్ నిర్వాహకుడిని ఆదేశించారు. రైతుల విశ్రాంతి కేంద్రంలో టాయ్‌లెట్స్ పరిశుభ్రంగా ఉండేలాపర్యవేక్షించాలని, ఒప్పందం మేరకు కాంట్రాక్టరు రైతులకు సరిపడా అల్పాహారం, భోజనం వడ్డించేలా సూపర్‌వైజర్లు చర్యలు తీసు కోవాలన్నారు. భోజనం, అల్పాహారం తక్కువగా పెడుతున్నారని, నాణ్యత లేదన్న ఫిర్యాదులు రావడానికి వీల్లేదని చెప్పారు. యార్డుకు వచ్చే ప్రతి మిర్చి టిక్కీ ఈనామ్‌లో ట్రేడింగ్ జరిగేలా చూడాలని, తద్వార మార్కెట్ ఫీజు లక్ష్యాన్ని అధిగ మించవచ్చని అన్నారు. ఈ పర్యటనలో మిర్చి కమీషన్ వ్యాపారస్తులు కర్లపూడి వెంకటేశ్వర రావు, సుధాకర్, అప్పిరెడ్డి, వివిధ గ్రేడ్‌ల సెక్రటరీలు సుబ్రహ్మణ్యం, అంజనేయులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, పక్కన రవీంద్ర తదితరులు

కోవెలమూడి నారాయణరావుకు ఎంపీ లావు, మోపిదేవి నివాళి

గుంటూరు, ఫిబ్రవరి 2 (ఆంధ్ర జ్యోతి): తెలుగుదేశం పార్టీ జోన్- 5 ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) తండ్రి దివంగత కోవెలమూడి నారా యణరావుకు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ నివా ళులు అర్పించారు. స్థానిక అశోక్‌నగర్‌లోని నాని కార్యాలయానికి ఆదివారం వారు వెళ్లారు. నారాయణరావు సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో కసుకుర్తి హనుమంతరావు, జీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టరు పెదకూరపాడు బుజ్జి, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు రాయపాటి అమృతరావు, తెలుగుయువత నేత త్రివిక్రమ్, శ్రీను పాల్గొన్నారు.



ఎన్టీఆర్, పూలే విగ్రహాల వద్ద క్షీరాభిషేకం చేస్తున్న బీసీ నేతలు

గౌడ కులాన్ని కాపాడిన చంద్రబాబు: వేములకొండ

గుంటూరు, ఫిబ్రవరి 2(ఆంధ్ర జ్యోతి): అణగారిపోతున్న గౌడ కులాన్ని సీఎం చంద్రబాబు కాపా డారని టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ కొనియాడారు. టీడీపీ జిల్లా కార్యా లయంలో ఆదివారం ఆయన ఆధ్వ ర్యంలో ఎన్టీఆర్, పూలే విగ్ర హాలకు క్షీరాభిషేకం చేశారు. జీవో నం 13తో కల్లు గీత కులస్తుల అభివృద్ధికి చంద్ర బాబు తోడ్పడ్డారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గీత కులస్తులకు యువనేత నారాలోకేశ్ నాడు యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని గుర్తుచేశారు. ఆ హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ జీవో ద్వారా వారికి మద్యం దుకాణాల్లో 10 శాతం వాటా కింద 335 మద్యం దుకాణాలను కేటాయించడం హర్షణీయమన్నారు. లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీని అందించడం ద్వారా వారి ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రసన్నాంజనేయరాజు, తాడిబోయిన చంద్రశేఖర్, వంగర ఏడుకొండలు, గట్టి శ్రీనివాసరావు, వెంకటరమణ, మారసు మురళీ కృష్ణ పాల్గొన్నారు.



మొదటి బహుమతి అందుకుంటున్న తిరువనంతపురం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు, చిత్రంలో డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తదితరులు

ముగిసిన మ్యూట్ కోర్టు పోటీలు

గుంటూరు(విద్య) ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసి లా కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న నాలుగవ జాతీయ స్థాయి మ్యూట్ కోర్టు పోటీలు ఆదివారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన సెషన్స్ జడ్జి పార్థసారథి విజేత లకు బహుమతులు అందజేశారు. పోటీల్లో తిరువనంతపురం ప్రభుత్వ లా కళా శాల విద్యార్థులు మొదటి బహుమతి కైవసం చేసుకోగా, ద్వితీయ బహుమతి కేఎల్ యు విద్యార్థులు అందుకున్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ రాయ పాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, సంయుక్త కార్యదర్శి పీ గోపిచంద్, ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ముడుపులు కాదు ..సద్ది సంచులు

తమ మొక్కులు తీరాలనో, తీరితేనో ఆల యాల వద్ద ఉన్న చెట్టుకో చెట్లకో భక్తులు ముడుపు రూపంలో ఓ వస్త్రంలో కట్టి దానికి కడు తుండటం సాధారణంగా చూస్తుంటాం. అయితే, ఓ వేపచెట్టుకు భక్తులు కట్టిన ముడుపుల మాదిరే కట్టిన, వేలాడుతున్న కొన్ని సంచులు ఆకర్షించాయి. కానీ, అవి ముడుపులు కాదు. పొలాల్లో కూలీ నాలీ చేసుకునే శ్రమజీవులు తెచ్చుకున్న సద్ది సంచులు. ఆ సంచుల్లో ఉన్న క్యారేజీలు కింద పెడితే కుక్కలు, కోతులు ఎత్తుకెళ్తాయనో, చీమలు పడ తాయనో కూలీలు వాటిని ఆ చెట్టుకు వేలాడ కట్టారు. రూరల్ మండలం నల్ల పాడు పొలాల్లో కనపడిన ఈ చిత్రం.. విచిత్రమే. (గుంటూరు, ఆంధ్రజ్యోతి)



ఐఐటీల్లో చదివి, కెరీర్‌లో ఉన్నతంగా స్థిరపడాలని దేశంలోని చాలా మంది విద్యార్థుల కల. ర్యాంకు రాకపోయినప్పటికీ షార్ట్ టర్మ్ కోర్సులు ఆన్‌లైన్‌లో చేయడానికి అవకాశాన్ని కల్పిస్తోంది 'స్వయం' పోర్టల్. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నడిచే 'స్వయం' (https://swayam.gov.in/)లో విద్యార్థులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ఉపయోగపడే పలు కోర్సులు ఉన్నాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వంటి ప్రతిష్ఠాత్మకమైన సంస్థలు పలు ఆన్‌లైన్ కోర్సులను అందిస్తున్నాయి. డిజైన్, ఇంజనీరింగ్, సీఎస్, ఏఐ, మేనేజ్‌మెంట్ తదితర కోర్సుల వివరాలు 'స్వయం' పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు.

ఐఐటీలు ఉచితంగా అందించే ఈ కోర్సులు తెలుసా!





గ్రాఫిక్ డిజైన్ (ఐఐటీ హైదరాబాద్): ఇది ఎనిమిది వారాల కోర్సు. 2025 ఫిబ్రవరి 17 వరకు ఇందులో ఎన్‌రోల్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఫిబ్రవరి17 నుంచి ఏప్రిల్ 11 వరకు క్లాసులు నిర్వహిస్తారు. ఎవరైనా ఇందులో ఎన్‌రోల్ చేసుకోవచ్చు.



ఇంటీరియర్ డిజైన్ (ఐఐటీ రూర్కీ): ఇంటీరియర్ డిజైన్‌కు సంబంధించిన థియరీ, ప్రాక్టిస్ అంశాలను బోధిస్తారు. ఇది ఎనిమిది వారాల కోర్సు. 2025 ఫిబ్రవరి 17 వరకు ఇందులో ఎన్‌రోల్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఫిబ్రవరి17 నుంచి ఏప్రిల్ 11 వరకు క్లాసులు నిర్వహిస్తారు. ఎవరైనా ఇందులో ఎన్‌రోల్ చేసుకోవచ్చు.



క్లౌడ్ కంప్యూటింగ్ (ఐఐటీ ఖరగ్‌పూర్): యూజీ, పీజీ స్థాయి విద్యార్థులకు ఉపయోగకరమైన కోర్సు. ఇది పన్నెండు వారాల కోర్సు. 2025 ఫిబ్రవర 3 వరకు ఎన్‌రోల్ చేసుకోవచ్చు.

జావా(ఐఐటీ ఖరగ్‌పూర్): ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపయోగకరమైన కోర్సు. పన్నెండు వారాల కోర్సు ఇది. 2025 ఫిబ్రవరి 3 వరకు ఎన్‌రోల్ చేసుకోవచ్చు.





పోటీపరీక్షల ఇంగ్లిష్ (ఐఐటీ మద్రాస్): ఇది పన్నెండు వారాల కోర్సు. 2025 ఫిబ్రవరి 3 వరకు ఎన్‌రోల్ చేసుకోవచ్చు.



స్ట్రెస్, హెల్త్, వెల్ బీయింగ్ (ఐఐటీ మద్రాస్): హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్, సైన్స్, ఇంజనీరింగ్ చదువుతున్న యూజీ, పీజీ విద్యార్థులకు ఇది ఉపయోగపడుతుంది.



మార్కెటింగ్‌లో ఏఐ (ఐఐటీ రూర్కీ): ఇది పన్నెండు వారాల కోర్సు. ఫిబ్రవరి 3 వరకు ఎన్‌రోల్ చేసుకోవచ్చు. మార్కెటింగ్ మేనేజ్‌మెంట్‌లో సంప్రదాయ పద్ధతులు కాకుండా ఏఐ అప్లికేషన్ ఎలా చేయాలో నేర్పిస్తారు. అండర్‌గ్రాడ్యుయేట్‌కి ఇది చాలా ఉపయోగం.



కంప్యూటర్ నెట్‌వర్క్స్, ఇంటర్‌నెట్ ప్రోటోకాల్ (ఐఐటీ ఖరగ్‌పూర్): ప్రస్తుత కంప్యూటర్ నెట్‌వర్క్ ప్రిన్స్‌పుల్స్, ఆర్కిటెక్చర్‌పై క్లాసులు ఉంటాయి. పన్నెండు వారాల కోర్సు ఇది. ఫిబ్రవరి 3 వరకు ఎన్‌రోల్ చేసుకోవచ్చు.




బ్లాక్‌చైన్, దాని అప్లికేషన్స్ (ఐఐటీ ఖరగ్‌పూర్): యూజీ, పీజీ చేసేవారితో పాటు, ఇండస్ట్రీతో సంబంధం ఉన్నవారు ఫిబ్రవరి 3 వరకు ఎన్‌రోల్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 11 నుంచి 12 వారాల పాటు క్లాసులు నిర్వహిస్తారు.



ఈ బిజినెస్(ఐఐటీ ఖరగ్‌పూర్): ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. 2025 ఫిబ్రవరి 3 వరకు ఎన్‌రోల్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 11 నుంచి 12 వారాల పాటు క్లాసులు నిర్వహిస్తారు.

దిక్సూచి
DIKSUCHI



ఇంటర్ ప్రిపరేషన్
ఇలా ప్లాన్ చేసుకోండి

పరీక్షల సమయం వచ్చేసింది. తెలంగాణలో ఇంటర్మీడియేట్ పరీక్షలకు ముప్పైరోజులు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో సరిగ్గా ఇరవై అయిదు రోజులు మాత్రమే ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి దాదాపుగా ఇరవై లక్షలమంది ఈ పరీక్షలకు హాజరుకాబోతున్నారు. జేఈఈ అనో, మరో ఎంట్రెన్స్ అనో చాలామంది విద్యార్థులు ఇప్పటి వరకు సరిగ్గా వీటిపై దృష్టిపెట్టి ఉండకపోవచ్చు. ఉన్న ఈ కొద్ది సమయాన్ని ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకుంటే పూర్తిస్థాయి మార్కులు సాధించడం కష్టం కాదు అని చెబుతున్నారు సీనియర్ అధ్యాపకులు. ప్రిపరేషన్‌ను ఎలా ప్లాన్ చేసుకుంటే బాగుంటుందో సూచిస్తున్నారు.

తెలంగాణలో ఇంటర్ పరీక్షలు 2025 మార్చి 5న మొదలు అవుతుండగా, ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 1న ప్రారంభం అవుతున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. ఇప్పటి వరకు జేఈఈ సిలబస్‌కు అనుగుణంగానే ముందుకు సాగి ఉంటారు. అయితే గత సంవత్సరమే ఎన్‌సీఈఆర్‌టీ కరిక్యులమ్ అనుగుణంగా జేఈఈ ఎంట్రెన్స్‌లో మార్పు చేర్పులు జరిగాయి. అంటే కొన్ని చాప్టర్లు ఎంట్రెన్స్‌లో డిలీట్ అయ్యాయి. ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు ఎంట్రెన్స్ భాగంగా వదిలేసిన ముఖ్యమైన లేదా వెయిటేజీ ఎక్కువ ఉన్న ఆ చాప్టర్లను త్వరితగతిన పూర్తి చేయాలి. వెయిటేజీకి అనుగుణంగా దానిపై శ్రద్ధ పెట్టి, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.

1. **పూర్తి సిలబస్ అవగాహన:** పరీక్షకుముందు మొత్తం సిలబస్‌ను ఒకసారి సమీక్షించండి. ముఖ్యమైన టాపిక్స్ హైలైట్ చేసుకొని, సులభంగా గుర్తు పెట్టుకునేలా మైండ్ మ్యాప్స్, షార్ట్ నోట్స్ తయారు చేసుకోండి. కేవలం బ్లూప్రింట్ ఆధారంగా కాకుండా, గత మూడు సంవత్సరాల్లో అడిగిన ప్రశ్నలపై కూడా ఒకసారి దృష్టిసారించండి.
2. **క్రమబద్ధమైన టైమ్‌టేబుల్:** పరీక్షలకు సరిగ్గా ఇరవై అయిదు రోజుల నుంచి ముప్పై రోజులు ఉన్నాయి. అందుకే ప్రతిరోజూ చదివే సమయాన్ని నియంత్రించుకుని, అందులోనూ ముఖ్యమైన వాటికి ఎక్కువ సమయం కేటాయించండి. ఉదయం, సాయంత్రం సమయాలను రివిజన్‌కు స్మార్ట్‌గా ఉపయోగించుకోండి.
3. **Mock Tests & టైమ్ మేనేజ్‌మెంట్:** టైమ్ మేనేజ్‌మెంట్ మెరుగుపర్చడానికి గత సంవత్సరం ప్రశ్నాపత్రాలు, మాక్ టెస్టులు రాయడం అలవాటు చేసుకోండి. పరీక్ష సమయానికి తగినట్లుగా సమాధానాలు రాయడంలో నైపుణ్యాన్ని పెంచుకోండి.
4. **స్వీయ-అవలోకనం & తప్పులను సరిదిద్దుకోవడం:** ఏయే విషయాల్లో మీరు బలహీనంగా ఉన్నారో గుర్తించండి, వాటిపై ప్రత్యేకంగా పని చేయండి. సాధించిన పురోగతిని ప్రతి వారం సమీక్షించండి.
5. **శారీరక & మానసిక ఆరోగ్యం:** అధిక ఒత్తిడికి గురికాకుండా మధ్యలో విరామం తీసుకోండి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రోజూ కొంచెం అయినా వ్యాయామం చేయడం మంచిది.
6. **పరీక్షకు ముందు & పరీక్ష రోజు వ్యూహం:** చివరి రోజుల్లో కొత్త టాపిక్స్ చదవడం మానేసి, ఉన్నవి రివైజ్ చేయండి. పరీక్ష రోజు ప్రశాంతంగా ఉండండి, ప్రశ్నలను అర్థం చేసుకొని సమయపాలనతో రాయండి.

స్మార్ట్ ప్రిపరేషన్ చేసుకుంటే మీరు ఉత్తమ ఫలితాలు సాధించగలరు!

గుడ్‌లక్



డాక్టర్ పవన్‌కుమార్ కాసు
డైరెక్టర్, సంజీవని జూనియర్ కాలేజీ, హైదరాబాద్

సీబీఎస్సీ గర్ల్‌చైల్డ్ స్కాలర్‌షిప్

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 'సీబీఎస్సీ సింగిల్ గర్ల్‌చైల్డ్ స్కాలర్‌షిప్' ఫ్రెష్ అప్లికేషన్, రెన్యూవల్ అప్లికేషన్ల గడువును 2025 ఫిబ్రవరి 8 వరకు పొడిగించింది. సంస్థ వెబ్‌సైట్ నోటిఫికేషన్ ప్రకారం ఆన్‌లైన్ దరఖాస్తులను 8వ తేదీ దాకా దాఖలు చేయవచ్చు. స్కూల్ వెరిఫికేషన్‌ను ఫిబ్రవరి 15 తేదీలోగా పూర్తి చేయాలి. ఆసక్తి గల అభ్యర్థులు cbse.gov.in వెబ్‌సైట్‌కి వెళ్లి స్కాలర్‌షిప్ లింక్‌ను క్లిక్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

- 70 శాతం మార్కులతో సీబీఎస్సీ అనుబంధ పాఠశాలల్లో పదో తరగతి పూర్తిచేసి, క్లాస్ 11, 12 చదువుతున్న సింగిల్ గర్ల్ స్టూడెంట్స్ దరఖాస్తుకు అర్హులు. ఎంపికైన విద్యార్థినిలకు నెలకు వేయి చొప్పున రెండు సంవత్సరాలు ఈ ఉపకార వేతనాన్ని అందిస్తారు.

Ministry of Panchayati Raj

SCHOLARSHIP ALERT


Description: Ministry of Panchayati Raj (MoPR) Internship Scheme 2024 is an opportunity offered by the Ministry of Panchayati Raj to undergraduate, graduate, postgraduate, doctoral, and post-doctoral degree holders or research scholars.
Eligibility: Open for students pursuing graduation, postgraduation, research courses, doctoral (Ph.D.), or post-doctoral degree from any recognised university/institution within India or abroad. Applicants who have completed any of the specified courses from India or abroad within the last two years are also eligible to apply.
Prizes & Rewards: A monthly stipend of 7,000 certificate of completion and other benefits
Last Date to Apply: 31-03-2026
Application mode: Online only
Short Url: www.b4s.in/aj/MOPR4

buddy4study.com

ఇగ్నోలో కొత్త కోర్సులు

అగ్రికల్చరల్ కాస్ట్ మేనేజ్‌మెంట్

ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఇగ్నో), ఐసీఎమ్ఏఐలు ఉమ్మడిగా 'డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ కాస్ట్ మేనేజ్‌మెంట్' కోర్సును దూరవిద్య ద్వారా అందిస్తున్నాయి. అభ్యర్థులకు స్కిల్స్‌తోపాటు ఎంటర్‌ప్రెన్యూర్ కేపబిలిటీస్ పెంచడం, కాస్ట్ మేనేజ్‌మెంట్, సప్లైచైన్ మేనేజ్‌మెంట్ తదితరాలను పెంచడం కోర్సు ఉద్దేశం. కోర్సు కాల పరిమితి సంవత్సరం నుంచి మూడు సంవత్సరాల వరకు ఉంటుంది. పూర్తి వివరాల కోసం ఇగ్నో వెబ్‌సైట్ చూడవచ్చు.



జియో ఇన్ఫర్మేటిక్స్‌లో పీజీ డిప్లొమా

జియో ఇన్ఫర్మేటిక్స్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమాలో అడ్మిషన్స్ కోసం ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ దరఖాస్తులు కోరుతోంది. లా ఎన్‌ఫోర్స్‌మెంట్, డిఫెన్స్ రంగంలో ఉన్న వారికీ ఉపయోగపడుతుంది. అలాగే ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్స్‌లో బోధనకు ఉపయోగపడుతుంది.
కాల పరిమితి: ఒక సంవత్సరం నుంచి మూడు సంవత్సరాలు
వయస్సు: ఏ వయస్సు వారైనా ఈ కోర్సులో చేరవచ్చు. **ఫీజు:** 15,700/-
అర్హత: ఏ సబ్జెక్టులతోనైనా గ్రాడ్యుయేషన్.

చిత్రజ్యోతి
★ SINCE 1965 ★

ప్యారడైజ్‌లోకి స్వాగతం



హీరో నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, నిర్మాత చెరుకూరి సుధాకర్ కాంబినేషన్‌లో వచ్చిన 'దసరా' చిత్రం ఘన విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఇదే కలయికలో తెరకెక్కుతోన్న చిత్రం 'ది ప్యారడైజ్'. త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. నాని సరికొత్త ఆహార్యంతో సిద్ధమవుతున్నారు. తాజాగా చిత్రబృందం ఓ అప్‌డేట్‌ను పంచుకుంది. అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రం నాకు చాలా స్పెషల్ అని అనిరుధ్ స్పందించారు. హ్యాట్రిక్ విజయాన్ని అందుకుందాం అంటూ నాని అనిరుధ్‌కు స్వాగతం పలికారు. గతంలో నాని నటించిన 'జెర్సీ', 'గ్యాంగ్‌లీడర్' చిత్రాలకు అనిరుధ్ సంగీతం అందించారు. 'ది ప్యారడైజ్' చిత్రం నాని కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. నాని మాస్ పాత్రలో అలరించనున్నారు.



థియేటర్లకు రండి... దుల్లగొట్టేద్దాం

అల్లు అరవింద్

"తండేల్ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమానికి బన్నీ రావాల్సి ఉంది. దీనికోసం విదేశాల నుంచి వచ్చాడు. కానీ సివియర్ గ్యాస్ట్రయిటీస్‌తో ఈ కార్యక్రమానికి రాలేకపోయాడు. ఇది తన మాటగా చెప్పమన్నాడు. 'తండేల్' సినిమా చాలా గొప్పగా ఉంటుంది. ఏడో తారీఖున అందరూ థియేటర్లకు రండి. దుల్లగొట్టేద్దాం. సినిమా గురించి చాలా మాట్లాడనుకున్నాను. సక్సెస్ మీట్‌లో మాట్లాడతాను' అని అల్లు అరవింద్ తెలిపారు. ఆయన సమర్పణలో బన్నీవాస్ నిర్మాతగా అక్కినేని నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకుడు. ఈ నెల 7న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ఆదివారం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా నాగచైతన్య మాట్లాడుతూ 'నా మనసులో గీతా ఆర్ట్స్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ఈసినిమా పూర్తయ్యే సమయానికి వాసు, అరవింద్ గారు లేకుండా మరో సినిమా ఎలా చేయాలా అనే భయం నాలో మొదలైంది. వారు అంతలా సపోర్ట్ చేశారు. నా మంచి కోరే వ్యక్తి చందు. సినిమాలో శ్రీకాకుళం యాసలో మాట్లాడడం సవాల్‌గా అనిపించింది. సాయిపల్లవి వ్యక్తిత్వం గొప్పది. తండేల్ సినిమా కోసం మత్స్యకార గ్రామాలకు వెళ్లి అధ్యయనం చేశాను. వాళ్ల లేకుండా 'తండేల్' సినిమా లేదు. థియేటర్స్‌లో దుల్లగొట్టేద్దాం' అన్నారు. సాయిపల్లవి మాట్లాడుతూ 'నా తోటి నటులు, సాంకేతిక నిపుణుల కష్టం వల్లే సినిమా అద్భుతంగా వచ్చింది. బన్నీవాస్ గారు అవసరం అనుకున్నప్పుడు ఖర్చు పెట్టేందుకు వెనుకాడలేదు. నాపైన చందు పెట్టిన నమ్మకానికి ధన్యవాదాలు. చైతన్య చాలా కష్టపడ్డాడు. ఆయన బాడీలో రిథమ్ ఉంది. అద్భుతంగా డాన్స్ చేస్తారు. 'తండేల్' సినిమా ఆయన కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుంది. మా కష్టం మీ అందరికి నచ్చుతుందని ఆశిస్తున్నాను' అన్నారు. చందు మొండేటి మాట్లాడుతూ "తండేల్' రిలీజ్ తర్వాత సినిమా గురించి మాట్లాడతాను. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది' అన్నారు.


బన్నీవాస్ మాట్లాడుతూ 'నా కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిన చిత్రమిది. చందు 'కార్తికేయ 2' తర్వాత హిందీలో అవకాశం వచ్చినా 'తండేల్' కోసం చేయలేదు. నాగచైతన్య బాగా ప్రోత్సహించారు. తండేల్‌తో ఆయన స్థాయి పెరుగుతుంది' అని చెప్పారు. దిల్ రాజు మాట్లాడుతూ 'జనవరిలో మేం హిట్ కొట్టాం, ఫిబ్రవరిలో 'తండేల్'తో మీరు హిట్ కొట్టబోతున్నారు' అన్నారు. 'మంచి ఎమోషన్స్ ఉన్న కథ ఇది. సినిమా ఘన విజయం అందుకోవాలి' అని దర్శకుడు సందీప్ రెడ్డి ఆకాంక్షించారు.

సంధ్య థియేటర్ ఘటన తర్వాత తొలిసారి బన్నీ 'తండేల్' ఈవెంట్‌కు వస్తారని అంతా భావించారు. అక్కడ ఆయన ఏం మాట్లాడతారు అనేవిషయంపై ఇండస్ట్రీ, అభిమాన వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం గీతా ఆర్ట్స్ బేనర్‌లో తెరకెక్కడంతో ఆయన తప్పకుండా పాల్గొంటారని అంతా భావించారు. చివరకు అనారోగ్యం వల్ల బన్నీ ఈ కార్యక్రమానికి హాజరవడం లేదని అల్లు అరవింద్ ప్రకటించారు.



ఉప్పల్ స్టేడియంలో సీసీఎల్ మ్యాచ్‌లు

సీసీఎల్ (సెలబ్రిటీ క్రికెట్ లీగ్) 11వ సీజన్ ఈ నెల 8 నుంచి బెంగళూరులో ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ఆదివారం తెలుగు వారియర్స్ జట్టు జెర్సీ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా తెలుగు వారియర్స్ కెప్టెన్ అఖిల్ అక్కినేని మాట్లాడుతూ 'ఇప్పటికి మేము నాలుగు సార్లు టైటిల్ గెలిచాం. ఈసారి కూడా టైటిల్ కొడతామనే నమ్మకం ఉంది. ఈనెల 14, 15 తేదీల్లో ఉప్పల్ స్టేడియంలో మా మ్యాచ్‌లు జరుగుతాయి. అందరూ వచ్చి మమ్మల్ని సపోర్ట్ చేయాలి' అని కోరారు. మూడు నెలలుగా ప్రాక్టీస్ చేస్తున్నాం, ఈ సారి కూడా కప్ కొడతాం అని సంగీత దర్శకుడు ఎస్.తమన్ చెప్పారు. సీసీఎల్ వ్యవస్థాపకుడు విష్ణువర్ధన్ ఇందూరి మాట్లాడుతూ 'సీసీఎల్ 11వ సీజన్‌కు చేరుకున్నందుకు సంతోషంగా ఉంది. ఈ టోర్నమెంట్ ప్రత్యేకమైనది' అని చెప్పారు. ఈ నెల 8న బెంగళూరులో జరిగే ఆరంభ మ్యాచ్‌లో తెలుగు వారియర్స్ జట్టు కర్ణాటక బుల్డోజర్స్‌తో పోటీపడనుంది. ఫిబ్రవరి 14న హైదరాబాద్‌లో భోజ్‌పురి దబ్బాంగ్స్‌తో, 15న చెన్నై రైనోస్‌తో తలపడనుంది. 23న సూరత్‌లో బెంగాల్ టైగర్స్‌తో ఆడుతుంది.



దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాదినేని దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రం 'ఆకాశంలో ఒక తార'. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సమర్పణలో సందీప్ గున్నం, రమ్య గున్నం ఈ పాన్ ఇండియా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఆదివారం ఈ సినిమా షూటింగ్‌ను పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, అశ్వనీదత్ కెమెరా స్విచ్చాన్ చేశారు. గున్నం గంగరాజు గౌరవ దర్శకత్వం వహించారు.

బాక్సర్‌గా అరుణ్ విజయ్



ధనుష్ కథానాయకుడిగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'ఇడ్లీ కొట్టు'. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమా నుంచి అరుణ్ విజయ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్‌మీడియా ద్వారా విడుదల చేసింది. అరుణ్ విజయ్ ఇందులో బాక్సర్‌గా కనిపిస్తున్నారు. ఏప్రిల్ 10న సినిమా విడుదలవుతోంది. నిత్యామీనన్ కథానాయికగా నటిస్తున్నారు. 'తిరుచిత్రంబలం' సినిమా తర్వాత ధనుష్, నిత్య కలసి నటిస్తున్న చిత్రమిది. ప్రకాశ్ రాజ్, షాలినీ పాండే కీలక పాత్రలు పోషిస్తున్నారు. కాగా, 2017లో విడుదలైన 'పా పాండి' సినిమాతో దర్శకుడిగా మారారు ధనుష్. ఇటీవలే ధనుష్ నటించిన 50వ చిత్రం 'రాయన్' కూడా ఆయన దర్శకత్వంలోనే తెరకెక్కి ఘన విజయం సాధించింది. అలాగే 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అనే చిత్రానికి కూడా ధనుష్ దర్శకత్వం వహిస్తున్నారు.

నాతో మీకేంటి ప్రాబ్లమ్



షాహిద్ కపూర్, పూజా హెగ్డే జంటగా నటించిన బాలీవుడ్ చిత్రం 'దేవా' ఇటీవలె విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. ఈ సందర్భంగా చిత్రబృందం మీడియా సమావేశం ఏర్పాటు చేసింది. ఇందులో పూజాకు ఇబ్బందికర ప్రశ్నలు ఎదురయ్యాయి. 'మీరు స్టార్ హీరోల సినిమాలను మాత్రమే ఎంచుకుంటున్నారు, మిగతా సౌత్ హీరోయిన్లకు అవకాశం దక్కడం లేదు' అని పాత్రికేయులు ప్రశ్నించగా 'స్టార్ హీరోలతో నటించే అర్హత నాకుంది. వాళ్ల సినిమాల్లో ఎంపిక చేసుకుంటున్నారంటే.. అందుకు నేను అర్హురాలిననే కదా... కష్టపడితేనే అదృష్టం వస్తుందంటారు. నా విషయంలోనూ అదే జరిగిందని అనుకుంటా' అని బదులిచ్చారు. 'మీరు బాలీవుడ్‌లో అడుగుపెట్టి చాలా కాలమే అయ్యింది. ఎందరో స్టార్ హీరోలతో నటించారు. కానీ అందులో ఒక్క మూవీ కూడా హిట్ కాలేదు. అయినా స్టార్ హీరోల సరసన నటించే అవకాశం ఎలా వస్తోంది' అని అడిగిన ప్రశ్నకు 'నాతో మీకేంటీ ప్రాబ్లమ్' అంటూ మీడియాపై పూజా హెగ్డే ఆగ్రహం వ్యక్తం చేశారు.

మా కాలేజీని సందర్శించండి



విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలను సందర్శించాలని ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాను టీడీపీకి చెందిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆహ్వానించారు. ఆదివారం చెన్నైలోని ఇళయరాజా నివాసానికి వెళ్లిన అప్పలనాయుడు... మహారాజా సంగీత, నృత్య కాలేజీ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఇళయరాజాను సత్కరించి, 'ది లాస్ట్ మహారాజా ఆఫ్ విజయనగరం' పేరుతో ముద్రించిన పీవీజీ రాజు జీవిత చరిత్రను వివరించే పుస్తకాన్ని బహూకరించారు.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

కన్నీళ్లు పెట్టుకున్న సోనమ్



బాలీవుడ్ నటి సోనమ్ కపూర్ ఓ ఫ్యాషన్ షోలో ర్యాంప్ వాక్ చేస్తూ కన్నీళ్లు పెట్టుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ రోహిత్ బాల్‌కు నివాళిగా ముంబైలో ఫ్యాషన్ షో ఏర్పాటు చేశారు. షోలో ర్యాంప్ వాక్ చేసిన అనంతరం రోహిత్ బాల్‌ను గుర్తు చేసుకుంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. రోహిత్ బాల్‌తో సోనమ్ కపూర్‌కి మంచి అనుబంధం ఉంది. ఆయన డిజైన్ చేసిన దుస్తులను సోనమ్ ఎక్కువగా ఇష్టపడేవారు. వీటిని ధరించే ఆమె అనేక షోల్లో ర్యాంప్ వాక్ చేశారు. ఏ ఫంక్షన్‌కి వెళ్లినా సోనమ్ ఎక్కువగా రోహిత్ బాల్ డిజైన్ చేసిన దుస్తులనే ధరించేవారు. కాగా, ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ముందు సోషల్ మీడియాలో ఆమె ఓ పోస్టు పెట్టారు. భారతీయ ఫ్యాషన్ డిజైన్ రంగాన్ని రోహిత్ బాల్ ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లారని, ఆయన్ని గుర్తు చేసుకుంటూ ర్యాంప్ వాక్‌పై అడుగు పెట్టడం భావోద్వేగంగా ఉందంటూ సోనమ్ పేర్కొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



రోగి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఘట్టమనేని సర్కిల్ సభ్యులు షావుల్, చిన్న తదితరులు

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి కుటుంబానికి ఘట్టమనేని సర్కిల్ సభ్యులు ఆర్థిక సాయాన్ని అందజేశారు. స్థానిక రైల్వేస్టేషన్ సెంటర్‌లో ఆదివారం ఘట్టమనేని సర్కిల్, కృష్ణ అభిమానుల సంఘ సభ్యులు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు తమవంతు సాయంగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆమె కుటుంబ సభ్యులకు రూ.30232 అందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యుడు సయ్యద్ షావుల్ మాట్లాడుతూ తమ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గుమ్మడి రవికృష్ణ, ముద్దాపురం సురేష్, రామకృష్ణ గుమ్మడి, ఇన్నమూరు చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ ఆవిర్భావ దినోత్సవం

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ ఆవిర్భావ దినోత్సవం ఆదివారం తెనాలిలో నిర్వహించారు. బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షులు ఎం.శ్రీనివాసకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పరిపూర్ణప్రసాద్ మాట్లాడుతూ, 1982లో సంఘం ఏర్పడిందన్నారు. 2002లో గుర్తింపుపొంది జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వం లభించిందన్నారు. జిల్లా నాయకులు ఆయా మండలాల్లో పర్యటించి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు. వసంత పంచమి పురస్కరించుకుని సరస్వతి పూజలు చేశారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

కొల్లిపర, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో ఆదివారం జూదరులపై దాడులు నిర్వహించగా కొల్లిపర సమీపంలోని పొట్టిదిబ్బలంకలో ఐదుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.కొల్లిపర సమీపంలోని పొట్టిదిబ్బలంకలో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావటంతో దాడి చేసి వారిని అదుపులోకి రూ.9వేలు, నాలుగు బైక్‌లను సీజ్ చేసి కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నృసింహస్వామి మండల దీక్షలు ప్రారంభం

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనృసింహ స్వామి సన్నిధిలో మండల దీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. శ్రీలక్ష్మీనరసింహ స్వామివార్ల సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మాలధారులకు దీక్షావస్త్రాలు పంపిణీ చేశారు. ఈ నెల 2వ తేదీ నుంచి 41 రోజులపాటు మండల దీక్షలు, ఈ నెల 22 నుంచి 21 రోజులపాటు అర్థమండల దీక్షలు, మార్చి 4 నుంచి 11 రోజులపాటు ఏకాదశ దీక్షలు జరుగుతాయన్నారు. మార్చి 15న ఉదయం 7 గంటలకు ఇరుముళ్లు, సాయంత్రం 4 గంటలకు గిరి ప్రదక్షిణ, అనంతరం పూర్ణాహుతి జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, గురుస్వామి శివారెడ్డి, ట్రస్టు ప్రతినిధులు తోట శ్రీనివాసరావు, రుద్రు వినయ్, చింకా మహేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సందడి

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): స్థానిక మారీసుపేట ఎన్‌సీఆర్ఎన్ఎం హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం సందడిగా జరిగింది. 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు సుల్తానాబాద్‌లోని హోటల్‌లో సమావేశమయ్యారు. సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలను సందర్శించి నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు పరిచయం చేసుకుని తమ స్థితిగతులను తెలుసుకున్నారు. రఘురామిరెడ్డి, రాకేష్, ప్రవీణ, వరలక్ష్మి, కేశవ తదితరులు సమావేశానికి ఏర్పాట్లు చేశారు.



సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

శిథిలావస్థలో కల్వర్టులు

● ఇబ్బందులు పడుతున్న రైతులు
● పట్టించుకోని అధికారులు

కొల్లిపర, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): డెల్టా ప్రాంతంలో పంటకాల్వలపై ఏర్పాటు చేసిన కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయి. కల్వర్టులకు సైడ్ వాల్స్ లేకపోవడంతో పాటు కొన్నిచోట్ల సైడ్‌వాల్స్ నెర్రెలిచ్చి పూర్తిగా దెబ్బతిన్నాయి. బ్రిటీషు కాలంలో ఏర్పాటుచేసిన కల్వర్టులు కావడంతో ఎప్పుడు కూలిపోతాయోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వీటిపై ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు. కల్వర్టులు దెబ్బతిని 22 సంవత్సరాలు కావస్తున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దెబ్బతిన్న కల్వర్టులు కూలిపోతే రాకపోకలు పూర్తిగా స్తంభించే అవకాశం ఉంది. దీనివలన రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొల్లిపర మండల పరిధిలో కుంచవరం, చివలూరు, మున్నంగి, దావులూరు, సిరిపురం తదితర గ్రామాల పరిధిలో పంట కాల్వలపై ఏర్పాటుచేసిన కల్వర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ కల్వర్టులకు ఏర్పాటు చేసినగోడలు కుంగిపోవడంతో పాటు శ్లాబ్ అడుగుభాగాన చువ్వలు బయటపడ్డాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్తులు భయపడుతున్నారు. పలుచోట్ల సైడ్‌వాల్స్ లేకపోవడంతో పశువులు తరచూ కల్వర్టుల పైనుంచి జారిపడి గాయాల పాలవుతున్నాయి. అంతేకాకుండా రాత్రి సమయాల్లో వాహనదారులు కూడా ప్రమాదాలకు గురవుతున్నారు. కల్వర్టుల పరిస్థితి గురించి అనేక పర్యాయాలు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు, ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే కల్వర్టుల నిర్మాణం గురించి అధికారులు, ప్రజా ప్రతినిధులు తగిన శ్రద్ధ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



చివలూరు సమీపంలో కుంగిపోయి ప్రమాదభరితంగా ఉన్న కల్వర్టు



మున్నంగి వద్ద కూలడానికి సిద్ధంగా ఉన్న కల్వర్టు



కొల్లిపర సమీపంలో ప్రమాదభరితంగా కల్వర్టు

ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి గెలుపునకు కలిసికట్టుగా ముందుకు సాగండి

● ఆత్మీయ సమావేశంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్, పాల్గొన్న పట్టభద్రులు, కూటమి నాయకులు

తెనాలి రూరల్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులందరూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమానికి బాటలు వేసే కూటమి అభ్యర్థి గెలుపునకు ముందుకురావాలని మాజీ మంత్రి, కృష్ణ, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్వీఆర్ కల్యాణమండపంలో కాపు విద్యావంతుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపిస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఏవిధంగా నష్టపోయిందో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని జాబ్‌క్యాలెండర్ అంటూ ప్రచారం చేసి అధికారం చేపట్టిన తరువాత జగన్‌మోహన్‌రెడ్డి ఉన్న కంపెనీలను తరిమి జాబ్‌లెస్ క్యాలెండర్‌తో నిరుద్యోగులను ఉసూరుమనిపించారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులను గత ప్రభుత్వం అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసిందని, విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయులకు మద్యం షాపుల వద్ద విధులు కేటాయించి వారిని దిగజార్చిన ఘనత కూడా వైసీపీదేనని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రభుత్వ ఉద్యోగుల ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రాష్ట్రానికి కొత్త కంపెనీలు తీసుకువస్తూ విద్యావంతులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాష్ట్రానికి మంచి జరిగేలా మన ప్రాంత నిరుద్యోగులకు, ఉద్యోగులకు అండగా నిలబడగలిగే నాయకత్వానికి మద్దతిచ్చి ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో బ్యాలెట్ పేపర్ ఓటు ఉంటుందని, అందులో ఎటువంటి పార్టీ గుర్తులు ఉండవని చెప్పారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ పక్కన తెలుగుదేశం అభ్యర్థి అని ఉంటుందని, ప్రతి ఒక్కరూ దానిని గమనించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. జనసేన నాయకులు తోటకూర వెంకటరమణారావు మాట్లాడుతూ ఆలపాటి మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకుడని అన్నారు. ఆయన పోటీచేస్తున్న రెండు జిల్లాల్లో మన ప్రాంతంలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా ముందుకు సాగుతూ ఎన్నికలను విజయవంతం చేద్దామని చెప్పారు. నియోజవర్గంలోని పార్టీ నాయకులు, కాపు విద్యావంతులు పాల్గొన్నారు.

గుడ్ సమరిటన్‌కు ప్రభుత్వ నగదు ప్రోత్సాహం

తెనాలి క్రైం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని సకాలంలో హాస్పటల్‌లో చేర్పించినా, ప్రమాద సమాచారం పోలీసులకు, అత్యవసర సర్వీసులకు అందించిన వారిని ప్రభుత్వం నగదు ప్రోత్సాహం అందిస్తుందని రవాణా శాఖ అధికారి రాఘవరావు తెలిపారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గుడ్ సమరిటన్ చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ చట్టం రాకముందు రోడ్డుప్రమాదాలకు సంబంధించిన సమాచారం తెలపడానికి గాని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడానికి గాని ఆ సంఘటన స్థలంలో ఉన్నవారు కోర్టు కేసులు, సాక్ష్యలు, పోలీసు కేసుల వంటివాటి భయంతో స్పందించేవారు కాదు. దీని వలన సకాలంలో క్షతగాత్రులకు చికిత్స అందక మరణాల సంఖ్య పెరిగాయి. దానిని నివారించడానికి ప్రభుత్వం గుడ్ సమరిటన్ చట్టం తెచ్చింది. ప్రమాద సంఘటన గురించి మొదటిగా సమాచారం ఇచ్చినవారికి ప్రభుత్వం రూ.5 వేల నగదు ప్రోత్సాహం అందిస్తుంది. పోలీసుల కేసులు, కోర్టు కేసులు సమాచారం ఇచ్చిన వారిపై ఉండదని గోల్డెన్ అవర్స్‌లో చేర్పించడం వలన బాధితుల ప్రాణాలు నిలపినవారవుతారని రవాణా శాఖాధికారి తెలిపారు. కార్యక్రమంలో రవాణా శాఖ, వైద్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన పత్రాలు ప్రదర్శిస్తున్న అధికారులు

రాష్ట్రానికి నిరాశాజనకంగా బడ్జెట్ కేటాయింపు



తెనాలి: నిరసన ప్రదర్శన చేస్తున్న సీపీఎం కార్యకర్తలు

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రాష్ట్రానికి ఆశించినంత కేటాయించలేదని సీపీఎం కార్యదర్శి కె.బాబుప్రసాద్ విమర్శించారు. ఆదివారం మార్కెట్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు నిరసన తెలిపారు. విభజన కారణంగా నష్టపోయిన రాష్ట్రానికి తగినన్ని నిధులు కేటాయించలేదన్నారు. కార్మికులకు ఇస్తున్న పెన్షన్‌ను పెంచుతారని ఎదురు చూసిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ, సేంద్రీయ వ్యవసాయానికి నిధులు కేటాయించకుండా అభివృద్ధి ఎలా చేస్తారని ప్రశ్నించారు. హుస్సేన్‌వలి, రాజశేఖర్, యలమందయ్య, బ్రహ్మరెడ్డి పాల్గొన్నారు.


బడ్జెట్ కేటాయింపుల్లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం

● సీపీఎం సీనియర్ నాయకుడు ములకా శివసాంబిరెడ్డి

కొల్లిపర, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరిగిందని సీపీఎం సీనియర్ నాయకుడు ములకా శివసాంబిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రం కొల్లిపరలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని, రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టులు పూర్తి అయ్యేందుకు కేంద్రం సహకరిస్తుందని చెప్పిన హామీలు బడ్జెట్‌లో పేర్కొనకపోవడం దురదృష్టకరమన్నారు. ఎరువుల సబ్సిడీకి రూ 17వేల కోట్లు తగ్గించడం వలన ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు. కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లిస్తామంటూ గొప్పలు చెప్పిన కేంద్రం, బడ్జెట్‌లో రూ 616 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని పేర్కొన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు కోటా చంద్రశేఖర్, బత్తుల సుబ్బారావు, పరిశా శ్రీనివాసరావు, కె.పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిత్యసహాయ మాత చర్చి వార్షికోత్సవం

తెనాలి అర్బన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): చెంచుపేటలోని నిత్యసహాయ మాత చర్చి వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సమిష్టి దివ్యబలిపూజ, రక్షక సభ, ప్రదక్షిణ కార్యక్రమాలను పాస్టర్లు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి గీతాలు ఆలపించారు. ఆశీర్వదించిన కొవ్వొత్తులను పంపిణీ చేశారు. పాస్టర్లు జోసఫ్ రాజు, రవితేజ, సూరయ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కోయస్లీవా, ఆంథోని విన్సెంట్, విజయ్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చర్చిని విద్యుద్దీపాలతో అలంకరించారు.



వాక్య సందేశం ఇస్తున్న పాస్టర్లు



విద్యుద్దీపాలంకరణలో నిత్యసహాయ మాత చర్చి

అగ్రి ల్యాబ్‌లను సద్వినియోగం చేసుకోండి

● వ్యవసాయ విస్తరణాధికారి రమేష్‌బాబు





తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 3 (ఆంధ్రజ్యోతి): రైతులకు మేలుజరిగేలా ఏర్పాటు చేసిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి కె.రమేష్‌బాబు కోరారు. అగ్రి టెస్టింగ్ ల్యాబ్ గురించి ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడారు.

ప్రశ్న: అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ల వల్ల ఉపయోగాలేంటి ?

జవాబు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసింది. వీటిద్వారా అన్నదాతలు పంటల సాగు చేపట్టకముందే ఆయా భూములకు అనువైన విత్తనాలు, ఎరువులను పరీక్షలు జరిపి కల్తీకి ఆస్కారం లేకుండా రైతులకు మంచి జరిగేలా సేవలందిస్తున్నాయి.

ప్రశ్న: అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో ఏయే సౌకర్యాలు ఉన్నాయి ?

జవాబు: విత్తనాలను పరీక్షించి వాటి మొలక, తేమ శాతం, భౌతిక స్వచ్ఛత, భూమికి అనువైనదా.. కాదా అనే ముందస్తు పరీక్షలు నిర్వహిస్తాం.

ప్రశ్న: ఏడాదికి ఎన్ని శాంపిల్స్ వస్తాయి ?

జ: సీజన్‌వారీగా సుమారు 600 నుంచి 1000 వరకు శాంపిల్స్‌ని రైతుల నుంచి సేకరించడం జరుగుతుంది.

ప్రశ్న: విత్తన సేకరణ ఏవిధంగా చేపడతారు?

జ: గ్రామాలలోని రైతు సేవా కేంద్రాల ద్వారా, నేరుగా రైతులను సంప్రదించి వాటితో పాటు పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్‌లను ఫోన్ నెంబర్‌ను తీసుకుంటాం.

ప్రశ్న: విత్తనాలు ఎంత సేకరిస్తారు ?

జ: సుమారు ఒక కేజీ వరకు విత్తనాలు తీసుకుంటాం.

ప్రశ్న: ఫలితాలు ఎన్ని రోజులకు వస్తాయి ?

జ: వరి, మిరప విత్తనాలు 14 రోజులు, మొక్కజొన్న, మినుములు 7 రోజులలో ఫలితాలు అందించడం జరుగుతుంది.

ప్రశ్న: ఎరువుల ఫలితాలు ఎన్ని రోజులకు వస్తాయి ?

జ: అన్నిరకాల రసాయన ఎరువులు, కాంప్లెక్స్ ఎరువుల ఫలితాలు 15 రోజుల లోపు ఫలితాలను వెల్లడిస్తాం.

పేదలకు కార్పొరేట్ వైద్యం అభినందనీయం

● సీఐ రమేష్‌బాబు



రోగిని పరిక్షిస్తున్న డాక్టర్ హిమబిందు, పక్కన సీఐ రమేష్‌బాబు, భాస్కర్ తదితరులు

తెనాలి, మారీసుపేట, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ వైద్యశాల వైద్యులు మానవత్వంతో పేదల కోసం ఉచిత వైద్యశిబిరం ద్వారా సేవలు అందించడం అభినందనీయమని త్రీ టౌన్ సీఐ రమేష్‌బాబు అన్నారు. స్థానిక మారీస్‌పేటలో ఆదివారం బెస్ట్ డెంటల్ అండ్ ఇంప్లాంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రీటౌన్ సీఐ రమేష్‌బాబు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దంత సంరక్షణకు వైద్యుల సలహాలను పాటించాలన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరంలో డాక్టర్ హిమబిందు ఓగిరాల రోగులకు పరీక్షలు నిర్వహించి దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి వైద్య సలహాలను, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో 100 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

మాదిగల సాంస్కృతిక ప్రదర్శన, సభను విజయవంతం చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కూచిపూడి రవిశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు

చేబ్రోలు, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): హైదరాబాదులో ఫిబ్రవరి 7వ తేదీన తలపెట్టిన మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన, సభ విజయవంతం చేయాలని టీడీపీ నాయకుడు కూచిపూడి రవిశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం చేబ్రోలు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లక్ష డప్పులు.. వేల గొంతుకలు కార్యక్రమంలో భాగంగా 25 డప్పులను కూచిపూడి రవిశేఖర్ బహూకరించారు. ఈ సందర్భంగా మాదిగల సాంస్కృతిక ప్రదర్శన సభ ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాదులో తలపెట్టిన భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా క్రమశిక్షణతో ఉద్యమాన్ని నడిపిన నాయకుడు మంద కృష్ణ మాదిగ అని కొనియాడారు. జాతి కోసం అహర్నిశలు శ్రమించారన్నారు. లక్ష డప్పులు, వేల గొంతుకలు, భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ విజయంతం చేసి మాదిగల ఆత్మగౌరవ పోరాటం చాటి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి సత్యం, పి.రవిబాబు, పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండలాల ఎమ్మార్పీఎస్ నాయకులు, మహజన్ సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు మురికిపూడి హృదయ రాజు తదితరులు పాల్గొన్నారు.

వేయి గొంతులు లక్ష డప్పులు.. పోస్టర్ ఆవిష్కరణ

తెనాలి రూరల్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ నేతృత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే లక్షడప్పులు.. వేయి గొంతుల కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం కొలకలూరులో నిర్వహించారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం రీడింగ్ రూమ్ ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకురాలు ఆలపాటి కరుణమ్మ నాయకులతో కలిసి ఆవిష్కరించి సభకు మద్దతుగా పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఆలపర్తి చిన్నిమాదిగ, పొన్నెకంటి చక్రవర్తిమాదిగ, కొలకలూరు నాగేశ్వరరావు మాదిగ, సుద్దపల్లి మురళీధర్ మాదిగ, కొలకలూరు పాపారావు మాదిగ, మంచికలపూడి వెంకటేశ్వరరావు మాదిగ. పల్లె యువకులు, డప్పు కళాకారులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కరుణమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు

గ్రంథాలయాలను సద్వినియోగించుకోవాలి

మంగళగిరి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తరచు గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞాన సముపార్జనను పెంపొందించుకోవాలని ప్రొఫెసర్ వి.శ్రీనివాసరావు సూచించారు. మంగళగిరి వీవర్స్ కాలనీలోని దామర్ల త్యాగరాజు - కోమల జ్ఞాన కేంద్రం ప్రథమ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. వీవర్సుకాలనీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు, యువత గ్రంథాలయాలను పవిత్ర దేవాలయంగా భావించి, సద్వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్ ఎం చైతన్య విద్యాసంస్థల అధ్యక్షుడు శిందె బాలకృష్ణ, గ్రంథాలయ నిర్వాహకులు గోలి ధర్మతేజ, కుమారి, అన్నవరపు ప్రదీప తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

మంగళగిరి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంత పేదలకు రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంత పేదలకు మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం 17వ వార్డు మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద ఇళ్లులేని పేదల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు చిన్ని సత్యనారాయణ, గండికోట దుర్గారావు, రాచకొండ శివ, తాడిబోయిన నరేంద్ర, తాడిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల స్థలాలకు అదనపు ప్యాకేజి ఇవ్వాలి

తాడేపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం ఉండవల్లి రైతుల రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి బుర్రముక్కు పద్మనాభరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ ఉండవల్లి గ్రామంలో భూ సమీకరణకు ఇవ్వాల్సిన రైతులు భూమి 720 ఎకరాల దాకా ఉన్నదని, ఈ భూములు గతంలోనే అత్యధిక రేటు పలికిన పరిస్థితుల్లో ప్రభుత్వం ఇస్తున్న ఎకరాకు 1450 గజాల స్థలానికి అదనంగా ప్యాకేజి ఇవ్వాలని భూ సమీకరణకు వచ్చిన రైతులకు ఆ గ్రామంలోనే యువన్ జోన్‌కు కేటాయించిన స్థలంలో లేఅవుట్ వేసి ప్లాట్లు ఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు. కొండవీటి వాగు విస్తరణ క్రమంలో ఆయా రైతులు ప్లాట్లు, ఇల్లు కోల్పోయే రైతు బాధితులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలకు అనుగుణంగా ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు నాయకులు దండమూడి సాంబశివరావు, బక్కిరెడ్డి, వీరాస్వామి, జే రామలింగేశ్వరరావు, దాసరి సాంబశివరావు, మానం బోసిరెడ్డి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి రక్షణ ఉజ్జీవ సభలు

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పార్కు రోడ్డులోని ఇమ్మానుయేలు చర్చి వద్ద ఈ నెల 17వ తేదీ నుంచి మూడు రోజులపాటు రక్షణ ఉజ్జీవ సభలు జరుగుతాయని పాస్టర్ బొంతపూరి రవిప్రకాష్ తెలిపారు. ఈ సభలకు సంబంధించిన గోడప్రతులను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని సురేష్, గుడిపాటి సునిల్, గుర్రాల దేవరాజు, కాలింత అచలరాణి, పాక మరియమ్మ, అత్యాల అలీసమ్మ, నన్నపనేని విమలమ్మ, కోట శాంతకుమారి, ఆలా శ్రీను, గడ్డం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చిర్రావూరులో మెగా వైద్యశిబిరం

తాడేపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మానవ సేవాసంస్థ ఆధ్వర్యంలో మండలంలోని చిర్రావూరులో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరంలో జనసేన పార్టీ సీనియర్ నేత తిరుమలశెట్టి కొండలరావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగర సురేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. నిర్వాహకులు వంగర సురేష్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో స్థానికులు సీర్ల లాల్‌చంద్, కాశీకృష్ణ, పోకల శివయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

దుగ్గిరాల, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తుమ్మపూడిలోని శ్రీవీరాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామికి పంచామృతాభిషేకం చేశారు. ఘట్టమనేని శ్రీనివాసరావు, వాసిరెడ్డి శ్రీనివాసరావు, వాసిరెడ్డి ఇంద్రజిత్ దంపతులు ప్రధాన కర్తలుగా పాల్గొన్నారు. లోకహితార్థం సువర్చలా సహిత శ్రీవీరాంజనేయస్వామి శాంతి కల్యాణోత్సవం నిర్వహించారు. వంశపారంపర్య అర్చకులు తమిరిశ హరిబాబు, శేషాచార్యులు, రామ్మూర్తిలు పర్యవేక్షించారు.

మాంసాహారం వద్దు.. శాఖాహారం ముద్దు...

తాడేపల్లి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఉండవల్లి సెంటర్లో పిరమిడ్ ధ్యానాశ్రమంలో మాంసాహారం వద్దు.. శాఖాహారం ముద్దు.. అంటూ పిరమిడ్ ప్రతినిధులు సమావేశం నిర్వహించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. తాడేపల్లిలో ధ్యానం చేసేందుకు పిరమిడ్ ఏర్పాటుకు మంత్రి నారా లోకేశ్ చొరవ తీసుకోవాలన్నారు. ప్రజల్లో శాఖాహారం ప్రాముఖ్యంపై అవగాహన పెంపొందించి, శ్వాస, ధ్యానంపై చైతన్యం తెప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి ధ్యాన పిరమిడ్ అధ్యక్షులు శంకర్, సాయిరామ్, ఝాన్సీ, రామారావు, గాయత్రి పాల్గొన్నారు.

టూవీలర్ మెకానిక్‌ల ప్రదర్శన

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మెకానిక్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విజయవాడ గాంధీనగర్‌లో జరిగిన టూవీలర్ మెకానిక్‌ల మహాసభకు తరలివెళ్లారు.

ప్రమాదం అంచున ప్రయాణం

- కనిపించని హెచ్చరిక బోర్డులు
- సరిగ్గా లేని మార్జిన్స్
- తరచూ ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు



కంతేరు రోడ్డులో భారీగా ఉన్న రెండో మలుపు



తాడికొండ - కంతేరులో రోడ్డులో ఉన్న మలుపు

తాడికొండ ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధి గ్రామాల్లో రోడ్డు మలుపులు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. యమపురికి దారి చూపుతు న్నాయి. భారీ మలుపుల్లో వాహన చోదకులు అనేక సార్లు ప్రమాదాలకు గురైనా.. ఆర్అండ్‌బీ శాఖ కనీ సం ప్రమాద హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేయక పోవడం గమనార్హం. మోతడక నుంచి లచ్చన్న గుడిపూడి మీదుగా ముక్కామల వరకు వెళ్లే పది కిలోమీటర్ల రోడ్డులో పది భారీ మలుపులు ఉన్నాయి. పొన్నెకల్లు నుంచి దామరపల్లి అడ్డరోడ్డు, గరికపాడు మీదుగా బండారుపల్లి రోడ్డులో ఐదారు మలుపులు ఉన్నాయి. తాడికొండ నుంచి కంతేరు మీదుగా జాతీయ రహదారికి వెళ్లే రోడ్డులోనూ ఐదు మలుపులు ప్రమాద భరితంగా ఉన్నాయి. ఒక మలుపు వద్ద మాత్రమే బోర్డు ఉన్నది. మిగిలిన మలుపు ల్లో బోర్డులు లేవు. అయితే భారీగా ఉన్న చోట ఎదురెదురు భారీ వాహనాలు వచ్చినా.. ఇతర వాహ నాలు ఏ మాత్రం అజాగ్రత్తగా వెళ్లినా.. ప్రమా దానికి గురయ్యే అవకాశం ఉంది. అంతేగాకుండా రోడ్డు మార్జిన్స్ కూడా సరిగాలేవు. పగటి కంటే రాత్రి పూట మలుపుల్లో ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంతేరు రోడ్డు మలుపుల్లో పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నాయి. కొత్తగా ఈ రహదారి నుంచి ప్రయాణించాలంటే ప్రమాదపు అంచులో ప్రయాణం సాగించాల్సి ఉంది. ఈ మలుపుల్లో గతంలో అనేక సార్లు ప్రమాదాలు జరిగిన ఘటనలు లేకపోలేదు. అందువల్ల కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు.



కంతేరు రోడ్డులో మలుపుల వద్ద ప్రమాదానికి గురైన కారు, ఆటో (ఫైల్ ఫొటో)

కృష్ణానదిలో రివర్ క్రాస్ ఈత పోటీలు

- వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్న 600 మంది స్విమ్మర్లు



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



బహుమతులు స్వీకరిస్తున్న విజేతలు

తాడేపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలో 25వ రివర్ క్రాస్ స్విమ్మింగ్ పోటీలు ఆదివారం దుర్గాఘాట్ నుంచి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభించారు. సీతానగరం లోటస్ పాండ్ వరకు 1.5 కిలోమీటర్ల మేర ఈత పోటీలు నిర్వహించగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీలు 10-15, 16-20, 21-30. 31-40, 41-50, 51-60, 60 సంవత్సరాలు పైబడిన వారు ఇలా.. ఏడు విభాగాల్లో పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ 10 నుంచి 60 సంవత్సరాల వరకు పోటీల్లో పాల్గొనడం విశేషమని, ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందన్నారు. మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఈత ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ఆక్వా డెవిల్స్ అసోసియేషన్ వారు ఈత పోటీలను 25 ఏళ్లగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి ఫెస్టివల్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కొమ్మినేని పట్టాభిరామయ్య, బీజేపీ రాష్ట్ర నాయకుడు పాతూరి నాగభూషణం పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు.

విజేతల వివరాలు

10-15 సంవత్సరాల విభాగంలో యశస్వి, సాగే రిషికేష్‌వర్మ, కింగ్ జార్జి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. 21-30 విభాగంలో పీవీ సత్యనారాయణ, ఎల్‌పీసీ డీఆర్ సారథూర్, గౌతమ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. 31-40 విభాగంలో తులసి, చైతన్య, నాగార్జున రెడ్డి, 41-50 సంవత్సరాల విభాగంలో ప్రదీప్‌కుమార్, శివ గణేష్, శ్రీనివాసరెడ్డి, 51-60 సంవత్సరాల విభాగంలో ప్రకాశరావు, తులసి నాగరాజు, జొన్నలగడ్డ రామకృష్ణ, 60 సంవత్సరాల పైబడిన విభాగంలో కులశేఖర్, మోహనరావు, కాట్రగడ్డ అజయ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు.

మహిళల విభాగంలో..

10-15 సంవత్సరాల విభాగంలో వెన్నశ్రీ, రమ్యశ్రీ, నిషా అగర్వాల్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. 16-20 సంవత్సరాల విభాగంలో కర్నిక గుప్తా, శాంతి, రామలక్ష్మి, 21-30 విభాగంలో మానస, ప్రమోదోత్తమ, కీర్తన, 31-40 విభాగంలో కిరణ్‌మౌనిక, డింపుల్ కృష్ణ, శకుంత లాదేవి, 41-50 విభాగంలో సునీత, శృతిప్రసాద్, లక్ష్మి సౌజన్యం, 51-60 విభాగంలో ఇంద్రాణి, పద్మ ప్రియ, రజని, 60 సంవత్సరాలు పైబడిన విభాగం లో పద్మప్రియ, సూర్యాకాంతం, విజయశ్రీగుప్త ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించా రు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ దాసరి యుగంధర్, ప్రెసిడెంట్ వెలగపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ ఎం నరసరాజు, ఉపాధ్యక్షులు ఎల్ రామ కృష్ణ, ఉమామహేశ్వరరెడ్డి, పీ శ్రీనివాస్, యార్లగడ్డ రమేష్, సురేష్‌కుమార్, సాంబశివరావు, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, రామచంద్రరావు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడే సాయిబాబా మందిర వార్షికోత్సవం

- పెదవడ్లపూడిలో తిరునాళ్ల వాతావరణం
- ఏర్పాట్లను పర్యవేక్షించిన పాతూరి నాగభూషణం



అన్నదాన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పాతూరి నాగభూషణం

మంగళగిరి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని భగవాన్ శ్రీసత్య షిరిడి సాయిబాబా మందిర వార్షికోత్సవం సోమవారం జరుగనుంది. ప్రతియేటా ఫిబ్రవరి మూడో తేదీన మందిర వార్షికోత్సవాన్ని గ్రామంలో తిరునాళ్లగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతూ వస్తుంది. సాధారణంగా కరివేపాకు సాగు, నారింజసాగులకు ప్రసిద్ధి చెందిన పెదవడ్లపూడి 2006 నుంచి ఓ మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా కూడా పేరుగాంచింది. 2006లో అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న పాతూరి నాగభూషణం తన స్వగ్రామమైన పెదవడ్లపూడిలో తన ఇష్టదైవమైన షిర్డి సాయిబాబా వారి మందిరాన్ని నిర్మించాలన్న తలంపుతో మంగళగిరి-తెనాలి రోడ్డు వెంబడి వడ్లపూడిలో ఓ చూడ చక్కనైన రీతిలో బాబావారి మందిరాన్ని నిర్మించారు. బాబా వారి మందిరంతోపాటు దానిపక్కనే శ్రీవిఘ్నేశ్వర స్వామి ఉపాలయాన్ని కూడా నిర్మించారు. అప్పటి నుంచి బాబావారి ఉత్సవంతోపాటు ప్రతిఏటా మందిర వార్షికోత్సవం నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఉత్సవానికి అటు ఆధ్యాత్మికతను, ఇటు సాంస్కృతిక వైభవాన్ని మేళవించి దీనినో భారీ తిరునాళ్ల మాదిరి జరిపిస్తున్నారు. మందిరానికి ఎదురుగా ఓ ప్రత్యేక గోశాలను కూడ ఏర్పాటు చేయించి మందిర విశిష్టతను మరింత ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారు. మందిర నిర్వహణలో నియమ నిబంధనలను పాటిస్తూ దీనినో ఆంధ్ర షిరిడిగా అభివృద్ధి చేస్తున్నారు.

పెదవడ్లపూడిలో శ్రీసత్య షిరిడి సాయిబాబా మందిర 19వ వార్షికోత్సవానికి అన్ని ఏర్పాట్లను ఆదివారం సాయంత్రానికే పూర్తి చేశారు. ఈ ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణం రెండు రోజులుగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. మందిరానికి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో సాంస్కృతిక కళావేదిక ప్రాంగణం, దాని పక్కనే అన్న ప్రసాదశాలను ఏర్పాటు చేయించారు. ఇక ఆలయానికి ఉత్తరం వైపుగా ఉన్న ఖాళీ స్థలంలో పిల్లలకోసం జెయింట్ విల్ వంటి రంగులరాట్నాలతో కూడిన క్రీడా ప్రాంగణాన్ని అన్ని హంగులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మందిరంలో సోమవారం తెల్లవారుజాము నుంచే బాబావారి విగ్రహానికి వివిధ అభిషేకాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇంకోవైపు బాబావారి దర్శనార్థమై వచ్చే భక్తులకు అన్నవితరణ చేసేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. సాంస్కృతిక వేడుకల్లో భాగంగా సినీ, టీవీ కళాకారులతో ప్రత్యేక కార్యక్రమాలను కూడ నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లను పూర్తి చేశారు. మొత్తంగా సోమవారం భారీ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు పెదవడ్లపూడి ముస్తాబైంది.

ఘనంగా కొమ్మారెడ్డి కిరణ్ జన్మదిన వేడుకలు



గుండిమెడలో కొమ్మారెడ్డి కిరణ్ పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న నేతలు

తాడేపల్లి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): తెలుగుదే శం పార్టీ సీనియర్ నాయకుడు తాడేపల్లి మండల మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ జన్మదిన వేడుక లు ఆదివారం ఉదయం గుండిమెడలో కొమ్మారెడ్డి యువసేన ఆధ్వర్యంలో కిరణ్ ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. పలువురు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్య క్షుడు చిగురుపాటి సుబ్బారావు, మండల ఉపాధ్యక్షు డు గుండిమెడ రమేష్‌బాబు, గ్రామ ప్రధాన కార్య దర్శి నామతోటి రాంబాబు, కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు, అంజనేయులు, అభిమానులు పాల్గొన్నారు.

షైన్ ఆనంద శరణాలయంలో..

కొమ్మారెడ్డి కిరణ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఉదయం చినకాకానిలోని షైన్ ఆనంద శరణాలయంలో కొల్లి సురేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత చిన్నారులతో కలిసి టీడీపీ నేతలు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. పలువురు మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ స్ఫూర్తితో కొమ్మారెడ్డి కిరణ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని పలువురి మన్ననలు పొందారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమాల్లో తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు కళ్లం రాజశేఖర్ రెడ్డి, వేమూరి మైనర్‌బాబు, నల్లిబోయిన శ్రీనివాసరావు, కళ్లం గోవిందరెడ్డి, తురకా నరేష్, అనూష, సంధ్యారాణి, దొప్పలపూడి జ్యోతిబసు, బసివిరెడ్డి, దాసరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గం



పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

ఫిరంగిపురం, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఫిరంగిపురంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం హైస్కూల్ ప్రాంగణంలో ఎంపిక చేశా రు. అధ్యక్షుడిగా చిట్టా వీరారెడ్డి, కార్యదర్శి పామిశెట్టి శౌరిరాజు, ట్రెజరర్‌గా డాక్టర్ టీ మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడిగా ఈ బాబూరా వు, జాయింట్ సెక్రటరీగా పీ త్యాగరాజులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో హైస్కూల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెదనందిపాడు, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): బాపట్ల - గుంటూరు రహదారిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ మధుపవన్ తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటికే ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతున్న మరో వ్యక్తి బీహారీకుమార్ ఆదివారం మృతి చెందాడు. మరో ఇద్దరు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.

గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

దుగ్గిరాల, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో గడ్డిమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీర్లపాలెంకు చెందిన ఈమని శ్రీనివాసరెడ్డి ఆర్థిక ఇబ్బందులతో అప్పుల పాలయ్యాడు. అప్పులు ఎలా తీర్చాలోనన్న ఆందోళనతో ఉంటున్న శ్రీనివాసరెడ్డి జనవరి 30వ తేదీన గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు అతడిని వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.

భార్య రమాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్ వెంకటరవి తెలిపారు.

ఇంటి నుంచి వెళ్లిపోయిన భార్యాపిల్లల అప్పగింత

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ఇంటి నుంచి వెళ్లిపోయిన భార్య, ముగ్గురు పిల్లలను మంగళగిరి రూరల్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. మంగళగిరి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపిన వివరాల ప్రకారం.. కాజ వెంకటరెడ్డి పాలెంకు చెందిన వేముల శ్రీకాంత్, భార్గవి దంపతుల మధ్య మనస్పర్థలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో గత నెల 25వ తేదీన భార్గవి తన ముగ్గురు పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. భర్త శ్రీకాంత్ మంగళగిరి రూరల్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా భార్గవి ఆచూకీని కనుగొన్నారు. భార్గవి, ముగ్గురు పిల్లలను శ్రీకాంత్, కుటుంబసభ్యులకు ఆదివారం అప్పగించారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగేవారిపై పోలీసుల కొరడా

తాడేపల్లి టౌన్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): తాడేపల్లి సీఐ కళ్యాణరాజు ఆధ్వర్యంలో ఎస్ఐ షేక్ ఖాజావలి బహిరంగ ప్రదేశంలో మద్యం తాగే వారిపై ఆదివారం కొరడా ఝుళిపించారు. మహానాడు కరకట్ట రోడ్, విజయవాడ క్లబ్ ఏరియా ప్రాంతాల్లో ఎస్ఐ తన సిబ్బందితో తనిఖీలు చేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిని అదుపులోకి తీసుకున్నారు. వారికి కౌన్సెలింగ్ ఇచ్చి ఇక నుంచి ఇటువంటివి పునరావృతమైతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించి వారి వివరాలు తీసుకుని పంపించి వేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తప్పవని సీఐ కళ్యాణ్‌రాజు హెచ్చరించారు.

కష్టపడి పనిచేసే వారికే జనసేనలో గుర్తింపు

- ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు



చిల్లపల్లి శ్రీనివాసరావును సన్మానించిన జనసేన పార్టీ శ్రేణులు

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం, ప్రజల శ్రేయస్సు కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తారో వారికే జనసేనలో గుర్తింపు ఉంటుందని ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. జనసేన పార్టీ నేత వల్లంశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వైదేహి కల్యాణ మండపంలో నియోజకవర్గ జనసేన పార్టీ శ్రేణుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మంగళగిరి నుంచి రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవులు పొందిన వారిని ఘనంగా సన్మానించారు. చిల్లపల్లితోపాటు ఏపీ పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదనరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేతపూడి విజయ్‌శేఖర్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ జనసేన పార్టీని బలోపేతం చేస్తూ కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని సూచించారు. పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, అధికార ప్రతినిధి శివపార్వతి, ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్‌బాబు, ఎంటీఎంసీ అధ్యక్షుడు మునగపాటి వెంకట మారుతీరావు, కైరుల్లా, వాసా శ్రీనివాసరావు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పారా క్రీడా పోటీలు ప్రారంభం



పారా క్రీడా పోటీలను ప్రారంభించిన గోనుగుంట్ల కోటేశ్వరరావు

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 7వ రాష్ట్ర స్థాయి పారా క్రీడా పోటీలు మంగళగిరిలోని ఏపీఎస్పీ ఆరో పటాలంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ వైస్‌చైర్మన్ పీఎస్ గిరీష, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావులు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరీష మాట్లాడుతూ పారా క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఈ పోటీ లు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. పారా క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. కోటేశ్వరరావు మాట్లాడుతూ షాట్‌పుట్, పరుగులు, జావెలిన్‌త్రో, డిస్కస్‌త్రో, లాంగ్ జంప్ తదితర పోటీలు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి వి.రామస్వామి, బ్రైన్ ట్రస్ట్ నేషనల్ హెడ్ ప్రియారంజన్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీకృష్ణ చైతన్య, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

- మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బిలాల్

తాడికొండ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందని బీజేపీ జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు షేక్ బిలాల్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు, మహిళలు, మధ్యతరగతి ప్రజలు, యువత ఇలా ప్రతిఒక్కరి సంక్షేమాన్ని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రాభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్‌లోను కొనసాగిందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల చెంతన మన దేశాన్ని నిలపడానికి వికసిత్ భారత్ విజన్‌ను ప్రధాని ప్రకటించారన్నారు. రూ.12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తుందన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- సీపీఎం నేతలు రాఘవులు, చెంగయ్య

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం నేతలు రాఘవులు, చెంగయ్య అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి పాతబస్టాండు సెంటర్లో నిరసన తెలియజేశారు. నేతలు మాట్లాడుతూ విభజన హామీలు, ప్రత్యేక హోదాకు సం బంధించిన అంశాలు బడ్జెట్‌లో లేవన్నారు. అమరావతి రాజధాని ప్రస్తావనే లేదని, రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్నా కూటమి ప్రభుత్వం కేంద్రానికి మద్దతు తెలియజేయడం దారుణమని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను టీడీపీ, జనసేన పార్టీలు కేంద్ర ప్రభుత్వానికి తాకట్టు పెడుతున్నాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు కమలాకర్, బాలాజీ, చంద్ర, నాగేశ్వరరావు, చలపతిరావు, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

రాజధానికి నిధులు కేటాయించకపోవటం దుర్మార్గం

- రాజధాని డివిజన్ కమిటీ నాయకుడు ఎం భాగ్యరాజు

తుళ్లూరు ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవటం దుర్మార్గమని సీపీఎం రాజధాని డివిజన్ కమిటీ నాయకులు ఎం భాగ్యరాజు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించకపోవటంతో ఆదివారం తుళ్లూరు లైబ్రరీ సెంటర్‌లో సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి నిర్మాణం అంశంపై మొదటి నుంచి బీజేపీ అవకాశవాద ధోరణి అవలంబిస్తోందన్నారు. గతంలో అమరావతి నిర్మాణ అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోదని, తమకు సంబంధం లేదని బీజేపీ హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని గుర్తుచేశారు. 2024 ఎన్నికలకు ముందు అమరావతి నిర్మాణానికి బీజేపీ సహకరిస్తుందని కల్లబొల్లి మాటలు చెప్పి మాట తప్పారన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాబూరావు, నాగేశ్వరరావు, నరేంద్ర, శివయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

నృసింహస్వామి మండల దీక్షలు ప్రారంభం



దీక్షా వస్త్రాలు పంపిణీ చేస్తున్న ట్రస్టు ప్రతినిధులు

మంగళగిరి సిటీ, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహ స్వామి సన్నిధిలో మండల దీక్షలు ఆదివారం ప్రారంభమయ్యాయి. శ్రీలక్ష్మీ నరసింహస్వామి వార్ల సేవాట్రస్టు ఆధ్వర్యంలో మాలధారులకు దీక్షా వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ నెల 2వ తేదీ నుంచి 41 రోజులపాటు మండల దీక్షలు, ఈ నెల 22 నుంచి 21 రోజులపాటు అర్థమండల దీక్షలు, మార్చి 4 నుంచి 11 రోజులపాటు ఏకాదశ దీక్షలు జరుగుతాయని తెలిపారు. మార్చి 15న ఉదయం 7 గంటలకు ఇరుముళ్లు, సాయంత్రం 4 గంటలకు గిరి ప్రదక్షిణ, అనంతరం పూర్ణాహుతి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నృసింహాలయ ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, గురుస్వామి శివారెడ్డి, ట్రస్టు ప్రతి నిధులు తోట శ్రీనివాసరావు, రుద్రు వినయ్, చింకా మహేష్ పాల్గొన్నారు.